RNI NO:TELTEL/ 2023/89546



# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 151 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 8 అక్టోబర్ 2025 | వెల : 4/-

## అడ్లూరినేం అనలేదు..
# ఇది బీఆర్ఎస్ కుట్ర

అడ్లూరిపై నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు

నా వాఖ్యలు వక్రీకరించారు. ఇదంతా బీఆర్ఎస్ కుట్ర

ఆ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు”





హైదరాబాద్

తెలంగాణ రాజకీయాన్ని కాంగ్రెస్ మంత్రుల మధ్య విభేదాలు హీటెక్కించాయి. తనను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్ వివేక్‌పై సంచలన ఆరోపణలకు దిగారు. ఈ క్రమంలో.. మంత్రి పొన్నం స్పందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వీడియో నేపథ్యంలో - మిగతా3లో

## పొన్నం మా జాతిని అవమానించారు
మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవేదన

- మాదిగలు అంటే అంత చిన్న చూపా
- తాను అన్న మాటను సమర్థించుకొని ఇప్పటివరకు స్పందించలేదంటే.. పొన్నం ప్రభాకర్ విజ్ఞతకే వదిలేస్తున్నా



## దివాళీకి ముందే
# పీఎం కిసాన్

- చివరిసారిగా 20వ విడత నిధులు.. ఆగస్ట్ 2న ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి వేదికగా విడుదల
- ఇక 21వ విడత నిధులు నవంబర్- డిసెంబర్‌లో రావాల్సింది ఈసారి మాత్రం చాలా ముందుగానే రైతుల అకౌంట్లలో పడనున్నట్లు వార్తలు
- దీపావళి పండక్కి ముందే రైతులకు శుభవార్త అందించాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది
- ఇటీవల భారీ వర్షాలు, వరదల ధాటికి ప్రభావితమైన పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని సుమారు 27 లక్షల మంది రైతులకు 21వ విడత డబ్బులు ముందే అకౌంట్లో పడ్డాయి.

## ఊపందుకున్న
# లోకల్ వార్!

- కాంగ్రెస్ బాకీ కార్డు వర్సెస్ బీఆర్ఎస్ ధోఖా కార్డు..
- బీఆర్ఎస్ ధోఖాలపై నిలదీయాలన్న కాంగ్రెస్
- కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చాలా బాకీలు ఉన్నదని కాంగ్రెస్ బాకీకార్డును ఆవిష్కరించి గ్రామ గ్రామాన ప్రజలకు పంపిణీ చేస్తోంది.
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం లక్షల కోట్ల అప్పులమయం



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయాలు ఊపందుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలను తమవైపు మరల్చుకోవడం కోసం అధికార ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం మొదలైంది. ఇప్పటికే బీఆర్ఎస్ అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చాలా బాకీలు ఉన్నదని కాంగ్రెస్ బాకీకార్డును ఆవిష్కరించి గ్రామ గ్రామాన ప్రజలకు పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ల కోసం వస్తే ఈ కార్డులు చూపించి నిలదీయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూచిస్తున్నారు. ప్రజలను అబద్ధపు హామీలతో నమ్మించి అడుగడుగునా మోసం చేశారని, కాంగ్రెస్ మోసాల గురించి ప్రజలు ఎన్నికలకు ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు ప్రశ్నించాలని బీఆర్ఎస్ పిలుపునిస్తోంది. - మిగతా3లో

- స్థానిక ఎన్నికల వేళ.. బీజేపీలో బిగ్ ట్విస్టు!
- 8న జరిగే సమావేశం నాటికి పరిస్థితిని చక్కదిద్దడం తలకు మించిన భారమే...
- పదాధికారుల సమావేశంలో బయటపడ్డ అంతర్గత విభేదాలు, సమస్యలు
- గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల తర్వాత నుంచి పాత-కొత్త నాయకులు, వివిధ స్థాయి నాయకుల మధ్య సమన్వయ సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు.
- అంతేకాకుండా జిల్లా నుంచి మండల, గ్రామస్థాయి వరకు నాయకులు, కార్యకర్తల సమన్వయ భేదాలు



# బీజేపీలో వర్గపోరు!

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. పార్టీలో వివిధ స్థాయి నేతల మధ్య సమన్వయలేమి బీజేపీ నాయకత్వానికి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతోంది. ఈ ఎన్నికల్లో కనీసం 15 జెడ్పీలు గెలిచి రాజకీయంగా సత్తా చాటాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోగా.. దీని సాధనకు పార్టీ పూర్తిస్థాయిలో సంసిద్ధమై ఉందా ఉన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కల్లా.. రాష్ట్రంలో పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో బలపడేందుకు స్థానిక ఎన్నికలు ఏ మేరకు ఉపయోగపడతాయన్న దానిపై నాయకుల్లో స్పష్టత కొరవడింది. పార్టీలో కొంతకాలంగా అంటే గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల - మిగతా3లో

## ఎన్డీఎస్ఏ నివేదిక మేరకే
# మేడిగడ్డ మరమ్మతులు

- ప్రాణహిత - చెవెళ్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా బ్యారేజీల పునరుద్ధరణలో ఐఐటీని భాగస్వామ్యం చేస్తామని వెల్లడి
- కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటాం
- రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం.



హైదరాబాద్

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రాణహిత చెవెళ్ల ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉద్ఘాటించారు. తుమ్మడిహట్టి వద్ద రెండు ప్రత్యామ్నాయ మార్గాలపై పరిశీలిస్తున్నట్లు - మిగతా3లో



## మీరు సగం.. మేము సగం

- విజయానికి ఇది ఒప్పందం!
- ఎక్కువతక్కువలు లేకుండా భాజపా, జేడీయూ సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.
- మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయేలోని ఇతరపక్షాలకు కేటాయించగా మిగిలిన సీట్లను చెరిసగం పంచుకోవాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.




## ఐరాసలో పాక్ దురాగతలను
# ఎండగట్టిన భారత్

- ఆపరేషన్ సెర్చ్‌లైట్ సమయంలో పాకిస్తాన్ సైన్యం.. 4 లక్షల మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు, సామూహిక నరమేధానికి పాల్పడింది
- 1971లో పాకిస్తాన్ చేసిన దురాగతాలను బయటపెట్టింది.
- జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఇప్పటికైనా ఆపాలని హితవు



## బీహార్‌లో కొత్త పొత్తు?

- చిరాగ్, పీకే జట్టు కడుతారా..?
- లోక్ జనశక్తి పార్టీ, జన్ సూరజ్ పార్టీ కూటమి కట్టనున్నట్లు ప్రచారం
- ఎన్డీఏ కూటమిలో ఉన్న పాశ్వాన్‌కు కూటమిలోని ఇతర పార్టీలైన బీజేపీ జేడీయూ తో సీట్ల షేరింగ్‌లో లెక్క కుదరడం లేదు.
- మిగతా 43 స్థానాలను ఎల్‌జేపీ సహా చిన్నచిన్న పార్టీలకు ఇవ్వాలని ఆలోచిస్తున్నాయి.



## రూ.24,634 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం

- నాలుగు మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం
- మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని 18 జిల్లాలను అనుసంధానం చేసే ఈ నాలుగు ప్రాజెక్టులు ప్రస్తుత భారతీయ రైల్వే నెట్‌వర్క్‌ను సుమారు 894 కి.మీ. మేరకు విస్తరించనున్నాయి.

# మీరు సగం.. మేము సగం

**ఇంటర్నెట్‌డెస్క్:** బిహార్ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చింది. నవంబర్‌లో జరిగే ఎన్నికల కోసం అన్ని రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి అధికార ఎన్డీయే కూటమి, విపక్ష మహాగర్‌బంధన్ సీట్ల పంపకాలపై ముమ్మరంగా చర్చలు జరుపుతున్నాయి. ఎక్కువతక్కువలు లేకుండా భాజపా, జేడీయూ సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయేలోని ఇతరపక్షాలకు కేటాయించగా మిగిలిన సీట్లను చెరిసగం పంచుకోవాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్డీయే కూటమిలో జేడీయూ, భాజపా జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా చిరాగ్ పాసవాన్ ఆధ్వర్యంలోని లోక్‌జనశక్తి పార్టీ ఉపేంద్ర కుశ్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీ భాగం. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. ఎల్‌జేపీకి భాజపా 25 సీట్లు ఆఫర్ చేసింది. హెచ్‌ఏఎంకు ఏడు, ఆర్‌ఎల్‌ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ



దిశగా పాసవాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఆయన వాటాకు వెళ్లే స్థానాల సంఖ్య పెరిగితే, మాంఝీ–కుశ్వాహాకు కేటాయించే సీట్ల సంఖ్యలో కోత పడే అవకాశం ఉంది. అదే జరిగితే వారికి రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు ఆఫర్ చేసి బుజ్జగించనున్నట్లు సమాచారం. ఇదిలాఉంటే.. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి అదే నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. షెడ్యూలును ప్రకటించడంతో ఎన్నికల కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. కులాల దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో పాటు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ముమ్మర సవరణ (సర్), నిరుద్యోగం, వలసలు ప్రధానాంశాలుగా ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా ఎన్నికల అంశంగా నిలవనుంది. ఎన్డీఏ, ఆర్జేడీ నేతృత్వంలోని మహా గఠ్‌బంధన్‌ల (ఇండియా కూటమి) మధ్య హోరాహోరీగా పోరు సాగే అవకాశముంది.

# బెంగాల్‌లో బీజేపీ వర్సెస్ టీఎంసీ


**కోల్ కత్తా :** పశ్చిమ బెంగాల్‌లో ప్రకృతి విపత్తు రాజకీయ రంగు పులుముకుంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఇద్దరు బీజేపీ నేతలపై దాడి జరగడంతో, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం మొదలైంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించగా, విపత్తును అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా బదులిచ్చారు.భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తులు ఉత్తర బెంగాల్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. ఈ ఘటనల్లో ఇప్పటివరకు 30 మందికి పైగా మరణించగా, పలువురు గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం జల్‌పాయ్‌గురి జిల్లాలోని నాగర్‌కాటాలో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు వెళ్లిన బీజేపీ ఎంపీ ఖగెన్ ముర్మ, సిలిగురి ఎమ్మెల్యే శంకర్ ఘోష్‌లపై స్థానికులు దాడి చేశారు. ఈ దాడిలో ఎంపీ ముర్మ ముఖం, ముక్కు నుంచి రక్తం కారుతున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ దాడి వెనుక తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారని బీజేపీ ఆరోపించగా, ప్రతిపక్షాలు చేస్తున్న "ఫొటో–ఆప్ రాజకీయాల" వల్లే ప్రజాగ్రహం వ్యక్తమైందని టీఎంసీ కొట్టిపారేసింది.ఈ దాడి ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా తీవ్రంగా స్పందించారు. "వరద బాధితులకు సేవ చేస్తున్న మా పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేపై జరిగిన దాడి గ్ర్భ్భాంతికరం. ఇది ఇతరుల భావాలను పట్టించుకోలేని టీఎంసీ తత్వాన్ని, రాష్ట్రంలో దారుణంగా ఉన్న శాంతిభద్రతల పరిస్థితిని తెలియజేస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ




కార్యకర్తలు రాజకీయాలకు అతీతంగా సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ప్రధాని విమర్శలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అంతే ఘాటుగా బదులిచ్చారు. "విపత్తు సమయంలో ప్రజలు కష్టాల్లో ఉంటే, ప్రధాని ఎలాంటి విచారణ లేకుండా ఈ ఘటనను రాజకీయం చేయడం దురదృష్టకరం. ఎలాంటి ఆధారాలు, విచారణ నివేదికలు లేకుండానే టీఎంసీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం" అని ఆమె 'ఎక్స్'లో స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయ వేదికల నుంచి చేసే ట్వీట్లతో నేర నిర్ధారణ జరగదని ఆమె హితవు పలికారు.ఈ ఘటనపై బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను పునరుద్ధరించాలని సూచించారు. మరోవైపు, ఈ విపత్తు కారణంగా డార్జిలింగ్, మిరిక్ వంటి ప్రాంతాల్లో అనేక గ్రామాలు కొట్టుకుపోయాయి. బాధితుల కుటుంబాలకు రూ. 5 లక్షల నష్టపరిహారంతో పాటు, కుటుంబంలో ఒకరికి హోంగార్డు ఉద్యోగం ఇస్తామని మమతా బెనర్జీ ప్రకటించారు.

# ఐరాసలో పాక్ దురాగతలను ఎండగట్టిన భారత్


**న్యూఢిల్లీ :** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడానికి ప్రయత్నించిన పాకిస్తాన్‌కు భారత్ దీటైన జవాబిచ్చింది. ఈ సందర్భంగా 1971లో పాకిస్తాన్ చేసిన దురాగతాలను బయటపెట్టింది. ఆపరేషన్ సెర్చ్‌లైట్ సమయంలో పాకిస్తాన్ సైన్యం.. 4 లక్షల మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు, సామూహిక నరమేధానికి పాల్పడిందని తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ సందర్భంగా కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేసింది. అంతర్జాతీయ వేదికలు, మరీ ముఖ్యంగా ఐక్యరాజ్యసమితిలో పదే పదే కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తి భారత్ చేతిలో తీవ్ర పరాభవానికి గురవుతూ.. ప్రపంచ దేశాల ముందు పరువు తీసుకుంటున్న పాకిస్తాన్ తన వక్రబుద్ధిని మాత్రం మార్చుకోవడం లేదు. ఎన్నిసార్లు చెప్పినా.. మళ్లీ మళ్లీ కాశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితి వేదికపై తీసుకురావడంతో పాక్ చేసిన అన్యాయాలను భారత్ ఎత్తిచూపింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కాశ్మీర్ అంశాన్ని మరోసారి ప్రస్తావించడానికి ప్రయత్నించిన పాకిస్తాన్‌కు ఈసారి భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది.'మహిళలు, శాంతి మరియు భద్రత అనే అంశంపై జరిగిన చర్చలో భాగంగా.. పాకిస్తాన్ వైఖరిని ఖండిస్తూ.. 1971లో ఆపరేషన్ సెర్చ్‌లైట్ పేరుతో పాకిస్తాన్ సైన్యం తూర్పు పాకిస్తాన్‌లో (ప్రస్తుతం బంగ్లాదేశ్) జరిపిన 4 లక్షల మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు వంటి సామూహిక నరమేధ నేరాలను భారత్ గుర్తు చేసింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీష్ పర్వతనేని.. జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఇప్పటికైనా ఆపాలని హితవు పలికారు.ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ శాశ్వత మిషన్‌లో కౌన్సిలర్‌గా ఉన్న సైమా సలీమ్.. కాశ్మీరీ మహిళలు



దశాబ్దాలుగా లైంగిక హింసను అనుభవిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేయడంతో.. వాటికి పర్వతనేని హరీష్ ఈ కౌంటర్ ఇచ్చారు. ఏటా భారత్‌పై.. మరీ ముఖ్యంగా వారు ఆశపడే భారత భూభాగమైన జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణలను దురదృష్టవశాత్తు తాము వినాల్సి వస్తోందన్నారు. మహిళలు, శాంతి మరియు భద్రత అజెండాలో భారత్ అద్భుతమైన రికార్డు కలిగి ఉందని ఈ సందర్భంగా హరీష్ పర్వతనేని స్పష్టం చేశారు.1971లో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం పెరుగుతున్న డిమాండ్‌లను అణిచివేసేందుకు పాకిస్తాన్ సైన్యం మార్చి 25వ తేదీన రాత్రి.. తూర్పు పాకిస్తాన్‌లో (బంగ్లాదేశ్) ఆపరేషన్ సెర్చ్‌లైట్ మొదలుపెట్టింది. ఈ ఆపరేషన్ సెర్చ్‌లైట్‌లో భాగంగా ఆ ప్రాంతంలో పాక్ సైన్యం సామూహిక హత్యలు, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడింది. ఈ దారుణాల్లో 4 లక్షల మందికి పైగా మహిళలపై సామూహిక అత్యాచారాలు జరిగినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి. కాశ్మీర్‌పై ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ చేస్తున్న నిరాధార ఆరోపణలకు.. భారత్ ఆపరేషన్ సెర్చ్‌లైట్ నరమేధ దురాగతాలను గుర్తు చేసి.. స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది.

## డీబీటీ నగదు బదిలీ ద్వారా ప్రభుత్వానికి రూ. 4.31 లక్షల కోట్లు ఆదా

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**ముంబై :** వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు మొత్తాల్ని ఆయా లబ్దిదారులకు నేరుగా వాళ్ల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్న విషయం విదితమే. ఇలా చేయడం వల్ల ప్రభుత్వానికి అక్షరాలా నాలుగు లక్షల 31 వేల కోట్ల రూపాయలు ఆదా అయిందని మీకు తెలుసా. ఇది నిజం. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ముంబైలో జరుగుతున్న గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌లో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న కేంద్రమంత్రి ఈరోజు విదేశీ కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్‌ను కూడా ప్రారంభించారు. ఈ ఆధునిక వ్యవస్థ విదేశీ కరెన్సీ లావాదేవీలను రియల్–టైమ్(తక్షణమే) ప్రాతిపదికన పూర్తి చేస్తుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం, ముంబైలో విదేశీ కరెన్సీని సెటిల్ చేయడానికి 36 నుండి 54 గంటలు పడుతుందని.. ఇవాళ ప్రారంభించిన గిఫ్ట్ సెటిల్ మెంట్ వ్యవస్థతో ఈ సమయం చాలా ఆదా అవుతుందని కేంద్రమంత్రి తెలిపారు. ఫలితంగా భారత్ ఇప్పుడు, హాంకాంగ్, టోక్యో, మనీలా సరసన చేరిందని మంత్రి తెలిపారు. దేశంలో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఫిన్‌టెక్, ఆధార్, %ఖూ×%, డిజిలాకర్ వ్యవస్థల్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ఎలా ముందుకెళ్తున్నామన్న విషయాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. దేశంలోని అన్ని వ్యవస్థలు టెక్నాలజీ వారధిగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. గోప్యతను కాపాడుతూ, ప్రతి పౌరుడిని ఉద్ధరించేలా, టెక్నాలజీ దినదినాభివృద్ధి చెందాలని ఆమె సూచించారు. తద్వారా దేశం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని నిర్మలా సీతారామన్ అన్నారు. ఇప్పటి వరకూ భారత్‌లో ఉన్న బ్యాంకులు లేదా కంపెనీలు అమెరికా డాలర్లు, యూరోలు, యెన్ వంటి విదేశీ కరెన్సీల్లో లావాదేవీలు చేయాలంటే, అవి ఇప్పటివరకు హాంకాంగ్, టోక్యో లేదా లండన్ బ్యాంకుల ద్వారా సెటిల్ చేసేవి. ఈ ప్రక్రియకు 36 నుండి 54 గంటల సమయం పట్టేది.

**దీని ప్రయోజనాలు:**

గిఫ్ట్ ట్రాన్సాక్షన్స్ ద్వారా భారత్ ఇప్పుడు హాంకాంగ్, టోక్యో, మనీలా సరసన నిలిచింది.
విదేశీ కరెన్సీ సెటిల్‌మెంట్స్‌లో సమయం, ఖర్చు రెండూ తగ్గుతాయి.
బ్యాంకులు, కంపెనీలు, ఇన్వెస్టర్లకు తక్కువ సమయంలో సులభమైన లావాదేవీలు జరిగే వీలు.
భారత్ అంతర్జాతీయ ఫైనాన్షియల్ హబ్‌గా ఎదగడంలో ఇది కీలకం.

## బీహార్‌లో కొత్త పొత్తు?



బీహార్‌లో వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల లో కొత్త పొత్తు కుదిరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సూరజ్ పార్టీ కూటమి కట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్డీఏ కూటమిలో ఉన్న పాశ్వాన్‌కు కూటమిలోని ఇతర పార్టీలైన బీజేపీ జేడీయూ తో సీట్ల షేరింగ్‌లో లెక్క కుదరడం లేదు. బీహార్‌లోని మొత్తం 243 స్థానాల్లో ఎన్డీఏ కూటమిలోని ప్రధాన పార్టీలైన బీజేపీ, జేడీయూ తలో 100 స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తున్నాయి. మిగతా 43 స్థానాలను ఎల్‌జేపీ సహా చిన్నచిన్న పార్టీలకు ఇవ్వాలని ఆలోచిస్తున్నాయి. అందులో 25 స్థానాలు ఎల్‌జేపీ ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. కానీ ఎల్‌జేపీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్ మాత్రం.. తన పార్టీకి 40 అసెంబ్లీ స్థానాలు కావాలని అడుగుతున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 5 స్థానాలు కేటాయిస్తే ఐదింట గెలిచామని, ఇప్పుడు 40 స్థానాలు కేటాయించాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఒకవేళ 40 స్థానాలు ఇవ్వకపోతే కూటమి నుంచి బయటికి వచ్చేందుకు రెడీగా ఉన్నట్లు సంకేతాలిచ్చారు. ఎన్డీఏ కూటమిలో షీట్ల షేరింగ్‌పై తాను బీజేపీతో మాత్రమే మాట్లాడుతానని, జేడీయూతో సంబంధం లేదని అన్నారు. అంటే నితీశ్ కుమార్ అంటే తనకు గిట్టదని ఆయన మరోసారి చెప్పకనే చెప్పారు. బీజేపీ కూడా తన డిమాండ్‌ను ఒప్పుకోకపోతే.. ఏ క్షణంలోనైనా కూటమి నుంచి బయటికి వెళ్లే ఆప్షన్ తనకు ఉన్నదని అన్నారు. ప్రశాంత్ కిషోర్‌తో కలిసి కూటమి ఏర్పాటు చేస్తే సగానికిపైగా స్థానాల్లో పోటీచేయవచ్చని, ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు కూడా ఉంటాయని చిరాగ్ ఆలోచన అని, అది అతని ప్లాన్ బీ అని ఎల్‌జేపీ వర్గాలు చెబుతున్నాయి.

## రూ.24,634 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ.. రూ.24,634 కోట్ల విలువైన నాలుగు మల్టీ–ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని 18 జిల్లాలను అనుసంధానం చేసే ఈ నాలుగు ప్రాజెక్టులు ప్రస్తుత భారతీయ రైల్వే నెట్‌వర్క్‌ను సుమారు 894 కి.మీ. మేరకు విస్తరించనున్నాయి.

**నాలుగు ప్రాజెక్టులు ఇవే..**

వార్ధా – భూసావల్ – 3వ, 4వ లైన్ – 314 కి.మీ (మహారాష్ట్ర)
గోండియా – డోంగర్‌గఢ్ – 4వ లైన్ – 84 కి.మీ (మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్)
వడోదర – రత్లం – 3వ, 4వ లైన్ – 259 కి.మీ (గుజరాత్, మధ్యప్రదేశ్)
ఇటార్సి – భోపాల్ – బినా 4వ లైన్ – 237 కి.మీ. (మధ్యప్రదేశ్)

కేబినెట్ ఆమోదం పొందిన ఈ మల్టీ–ట్రాకింగ్ ప్రాజెక్ట్ సుమారు 3,633 గ్రామాలకు కనెక్టివిటీని పెంచుతుంది. ఇది దాదాపు 85.84 లక్షల జనాభాకు ప్రయోజనం కలిగించనుంది. పెరిగిన ఈ రైల్వే లైన్ సామర్థ్యం భారతీయ రైల్వేలకు మెరుగైన కార్యాచరణను అందిస్తుంది. ఈ ప్రాజెక్టులు ప్రయాణికులు, వస్తు సేవలకు సమర్థవంతమైన కనెక్టివిటీని అందించనున్నాయి. ఈ నూతన ప్రాజెక్టు సాంచి, సాత్పురా టైగర్ రిజర్వ్, భీంబెట్కాలోని రాక్ షెల్టర్, హజారా జలపాతం, నవేగావ్ నేషనల్ పార్క్ మొదలైన ప్రముఖ గమ్యస్థానాలకు రైలు కనెక్టివిటీని అందిస్తుంది. ఇది పర్యాటకులకు అనువైన రవాణా మార్గాన్ని అందించనుంది. బొగ్గు, కంటైనర్లు, సిమెంట్, ఫ్లై యాష్, ఆహార ధాన్యాలు, ఉక్కు మొదలైన వస్తువుల రవాణాకు ఈ ప్రాజెక్టు ఉపకరించనుంది. రైల్వే లైన్ సామర్థ్యం పెంపుదల కారణంగా ఫలితంగా 78 ఎంటీపీఏ(సంవత్సరానికి మిలియన్ టన్నులు) పరిమాణంలో అదనపు సరుకు రవాణా జరగనుంది.

## దివాళీకి ముందే పీఎం కిసాన్

**న్యూఢిల్లీ** శంలోని చాలా మంది రైతులు పీఎం కిసాన్ 21వ విడత నిధుల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పొచ్చు. చివరిసారిగా 20వ విడత నిధులు.. ఆగస్ట్ 2న ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి వేదికగా విడుదల చేశారు. ఇక 21వ విడత నిధులు నవంబర్– డిసెంబర్‌లో రావాల్సింది ఈసారి మాత్రం చాలా ముందుగానే రైతుల అకౌంట్లలో పడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీపావళి పండక్కి ముందే రైతులకు శుభవార్త అందించాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఏ విడత డబ్బులైనా అర్హులందరి ఖాతాల్లో ఒకేసారి పడుతుంటాయి. కానీ ఈసారి కాస్త భిన్నంగా ఉంది.ఇటీవల భారీ వర్షాలు, వరదల ధాటికి ప్రభావితమైన పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని సుమారు 27 లక్షల మంది రైతులకు 21వ విడత డబ్బులు ముందే అకౌంట్లో పడ్డాయి. కొంతైనా ఈ డబ్బులు వారికి పంట పెట్టుబడి సాయంగా ఉపయోగపడుతుందని కేంద్రం భావించింది. దీంతో.. ఇప్పుడు మిగతా లబ్ధిదారులకు.. దీపావళి పండక్కి ముందే అకౌంట్లో వేయాలని చూస్తోంది.పీఎం కిసాన్ స్కీమ్ రైతులకు పంట పెట్టుబడి సాయం కోసం ఉద్దేశించింది. ఏటా రూ. 6 వేలను డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ కింద నేరుగా రైతుల అకౌంట్లో జమ చేస్తుంటుంది. దీనిని ఒకేసారి కాకుండా.. 3 విడతల్లో 4 నెలలకు ఓసారి రూ. 2 వేల చొప్పున వేస్తుంది. అయితే.. పీఎం కిసాన్ డబ్బులు పొందాలంటే కచ్చితంగా ఇ– కేవైసీ చేయించుకోవాలి. దీనిని కామన్ సర్వీస్ సెంటర్లలో బయోమెట్రిక్ ద్వారా, పీఎం కిసాన్ పోర్టల్‌లో ఓటీపీ వెరిఫికేషన్ ద్వారా, పీఎం కిసాన్ యాప్‌లో ఫేస్ అథెంటికేషన్ ద్వారా కేవైసీ చేసుకోవచ్చు. ఆధార్– బ్యాంక్ అకౌంట్ లింక్ కాకపోయినా.. బ్యాంకింగ్ వివరాలు సరిగా లేకపోయినా.. అనర్హులుగా తేలినా రూ. 2 వేలు అకౌంట్లో పడకపోవచ్చు.రైతులు ముందుగానే లబ్ధిదారుల జాబితాను చెక్ చేసుకోవచ్చు. ఇందుకోసం పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. అక్కడ బెనిఫిషియరీ లిస్ట్‌పై క్లిక్ చేయాలి. తర్వాత రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం పేర్లు సెలక్ట్ చేసి.. గెట్ రిపోర్ట్‌ను సెలక్ట్ చేయాలి. అక్కడ లిస్టులో మీ పేరు ఉందో లేదో చెక్ చేసుకోవచ్చు. అక్కడ లిస్టులో మీ పేరు లేకుంటే మీ అకౌంట్లో రూ. 2 వేలు పడవని అర్థం చేసుకోవాలి. ఇటీవల అనర్హుల ఏరివేత కూడా కొనసాగుతోంది. 2019 తర్వాత భూమి కొనుగోలు చేసిన రైతులు కూడా ఈ పథకం కింద డబ్బులు పొందేందుకు అనర్హులు.

# బీజేపీలో వర్గపోరు!

-మొదటిపేజీ తరువాయి

తర్వాత నుంచి పాత-కొత్త నాయకులు, వివిధ స్థాయి నాయకుల మధ్య సమన్వయ సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై ఆదివారం జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలోనూ ముఖ్యనేతల మధ్య సమన్వయలేమి, అంతర్గత సమస్యలు మరోసారి బయటపడ్డాయి. మూడునాలుగేళ్లుగా పలువురు ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా గెలుపొందినా కూడా ఇంకా పార్టీలో పాత-కొత్తల వివాదం కొనసాగుతుండడంపై ముఖ్యనేతలు సైతం పెదవి విరుస్తున్నారు. అంతేకాకుండా జిల్లా నుంచి మండల, గ్రామస్థాయి వరకు నాయకులు, కార్యకర్తల సమన్వయం, ఆయా జిల్లాల్లోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జిల్లా అధ్యక్షులు, ముఖ్యనేతలకు ఉన్న స్నేహపూర్వక సంబంధాలు, ఒకరికి ఒకరు సహకరించుకోకపోవడం వంటివి ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జరగనుంది. ఆ లోగా అందరికీ సర్ది చెప్పే ప్రయత్నాల్లో నాయకత్వం నిమగ్నమైంది.

**జిల్లాల్లోనూ అంతే..**

జిల్లా పార్టీలో సరైన సమన్వయం లేదంటూ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమాల నిర్వహణ, తదితరాల విషయంలో తన ఎంపీ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పార్టీ అధ్యక్షుల తీరుపై నాయకత్వానికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పదాధికారుల సమావేశంలో నిలదీశారు. ఈ నేపథ్యంలో వెంటనే ఈ జిల్లాల అధ్యక్షులపై వచ్చిన ఫిర్యాదులపై మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, పార్టీనేత గోలి మధుసూదన్ రెడ్డిలతో ఓ కమిటీని అధ్యక్షుడు రామచందర్‌రావు ఏర్పాటు చేసినట్టు సమాచారం. పార్టీలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా గెలిచిన ప్రజాప్రతినిధులతో జిల్లా నేతలకు సరైన సమన్వయం లేదని పదాధికారుల సమావేశంలోనే కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి వాపోయారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కూర్చొని కార్యక్రమాలు నిర్ణయించడం తప్ప క్షేత్ర స్థాయిలో అసలు అవి ఏ విధంగా అమలు చేస్తున్నారనేదే నాయకత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే చేసిన విమర్శలు, లేవనెత్తిన అంశాలను సైతం సీరియస్‌గా తీసుకున్న నాయకత్వం.. నేతల మధ్య సమన్వయం, జిల్లాల్లో పార్టీ కార్యక్రమాలు, తదితర అంశాలపైనా దృష్టి పెట్టినట్టు పార్టీవర్గాల సమాచారం.

# ఊపందుకున్న లోకల్ వార్!

-మొదటిపేజీ తరువాయి

ఇక ఇదే సమయంలో బి ఆర్ ఎస్ చేస్తున్న ప్రచారానికి చెక్ పెట్టడం కోసం కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ధోఖా కార్డును ఆవిష్కరించింది.

**బీఆర్ఎస్ ధోఖాలపై నిలదీయాలన్న కాంగ్రెస్**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలను అడుగడుగున మోసం చేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం తప్ప బి ఆర్ ఎస్ ఏం చేసిందో చెప్పాలని నాయకులు సైతం ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ ధోకా కార్డులను ఇంటింటికీ పంచి, బీఆర్ఎస్ నేతలు ఓట్ల కోసం వస్తే వాటిని చూపించి మీరేం చేస్తారో చెప్పాలని నిలదీయాలని కాంగ్రెస్ చెప్తోంది.

**బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం లక్షల కోట్ల అప్పులమయం**

మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాలనలో లక్షల కోట్ల అప్పులమయంగా మార్చారని, కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని కాంగ్రెస్ మండిపడుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ధోకా కార్డును విడుదల చేసి ప్రచారం మొదలుపెట్టింది. ప్రజలలోకి ఈ కార్డును తీసుకువెళతామని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు.

**ఒకరు బాకీ కార్డు, ఒకరు ధోఖా కార్డు**

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలపైన బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వారికి బుద్ధి రాలేదని బీఆర్ఎస్ నేతల తీరు పైన మండిపడుతున్నారు. ఇక మొత్తానికి ఒకరు బాకీ కార్డుతో వెళితే మరొకరు ధోఖా కార్డుతో ప్రజలలోకి వెళుతున్నారు. ప్రజలు ఇద్దరిలో ఎవరి మాట నమ్ముతారు? ఎవరికి ఓటు వేసి పట్టం కడతారు అనేది మాత్రం తెలియాల్సి ఉంది.

# అస్తవ్యస్తంగా రోడ్లు.. జాతర కైనా పూర్తయ్యేనా



**వరంగల్ :** తెలంగాణ చత్తీస్ ఘడ్ రాష్ట్రాల మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన 163 జాతీయ రహదారిపై వరంగల్, ములుగు జిల్లాల పరిధిలో రెండు ప్రధాన వంతెనల నిర్మాణం అసంపూర్తిగా వదిలేయడం వల్ల నిత్యం వేల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించనుండగా, ఈసారి జాతర వరకు కూడా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తారా లేదా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.కొన్నేళ్ల క్రితం 317 కోట్ల రూపాయలతో గతంలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును నాలుగు వర్షాలుగా విస్తరించేందుకు 163 జాతీయ రహదారి పేరుతో హైదరాబాదు నుండి భూపాలపట్నం వరకు పనులు చేపట్టారు. హైదరాబాదు నుండి ఆత్మకూరు వరకు రహదారి నిర్మాణం పూర్తి చేశారు. హైదరాబాదు నుండి నేరుగా హనుమకొండ నగరానికి రాకుండానే బైపాస్ రోడ్డు ద్వారా చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని భూపాలపట్నం వెళ్లడానికి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఇక తాడ్వాయి, ఏటూర్ నాగారం, గోవిందరావుపేట మండలాల పరిధిలో కొన్నిచోట్ల అటవీశాఖ క్లియరెన్స్ లేకపోవడంతో రోడ్డు పనులు విస్తరించక పోగా, పలుచోట్ల వంతెన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయాయి.ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువపై ఇరుకైన వంతెన విస్తరణ పనులు ఇటీవలే ప్రారంభించారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా కటాక్షపూర్ వద్ద చెరువు మత్తడి వద్ద హై లెవెల్ వంతెన నిర్మాణం నత్తనడకన సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కటాక్ష పూర్ వద్ద వంతెన నిర్మాణం పూర్తిచేసేంతవరకు ప్రస్తుతం ఉన్న లో లెవెల్ కాజ్ వే కు పటిష్టమైన మరమ్మత్తులు చేపట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. లో లెవెల్ కాజ్ వే పైన గుంతలు ఏర్పడి వర్షం నీటిలో ప్రమాదాల చోటుచేసుకుంటున్నాయి. ఒకవైపు మాత్రమే రోడ్డు కాస్త మెరుగ్గా ఉండగా మరోవైపు పూర్తిగా దెబ్బతిందని, వరద ఉధృతిలో రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.దీనికి తోడు భారీ వర్షాలు కురిస్తే ఆ సమయంలో చెరువు మత్తడి పోయడం వల్ల వరద ఉధృతి పెరిగి పూర్తిగా రాకపోకలు నిలిచిపోతున్నాయని, ఫలితంగా పరకాల మీదుగా రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువపై చాలా ఏళ్ల క్రితం నిర్మించిన ఇరుకు వంతెన కృంగిపోవడంతో రాకపోకలు నిలిపివేసి కొద్ది రోజులు పరకాల మీదుగా దారి మళ్ళించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టిన జాతీయ రహదారుల శాఖ తాత్కాలికంగా రాకపోకలను ఇటీవల పునరుద్ధరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి దగ్గరి మార్గం కావడంతో పాటు నల్గొండ, వరంగల్, ములుగు, జిల్లాలకు ప్రధాన రహదారిగా ఉండడంతో నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తాయి. అలాగే తెలంగాణలో పర్యాటక ప్రాంతాలైన రామప్ప, బోగత, లక్నవరంతో పాటు ప్రతిష్టాత్మకమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతం వెళ్లడానికి ఈ మార్గమే ప్రధాన దిక్కుగా మారింది. అయితే కొన్ని ఏళ్ల క్రితం పనులు చేపట్టిన జాతీయ రహదారుల శాఖ ఇరుకుగా మారిన వంతెనల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయకుండా నత్తనడకన సాగిస్తుందని విమర్శలు వస్తున్నాయి. దీనివల్ల తరచుగా వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని, వచ్చే ఏడాది మేడారం జాతరకు వచ్చే వాహనాలకు ఇబ్బందిగా మారే పరిస్థితి కనిపిస్తోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతరను ఈసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి 150 కోట్ల రూపాయలను మంజూరు చేసి మేడారంలో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి వందరోజులకు అడుగు పెట్టింది. ఈ నేపథ్యంలో మేడారం జాతర పనులను ములుగు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. అయితే మేడారం రావడానికి ప్రధాన రహదారి పరిస్థితి అధ్వానంగా మారడంపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు, వాహనదారులు పేర్కొంటున్నారు. అసంపూర్తిగా ఉన్న వంతెనల నిర్మాణం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, మేడారం వరకు నాలుగు వరసల రహదారి పనులను పూర్తిచేసి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంపై జాతీయ రహదారుల విభాగం ఇంజనీరింగ్ అధికారులు మాట్లాడుతూ జాతర వరకు అసంపూర్తి పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఈ విషయంపై గుత్తేదారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, పనులను వేగవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.

## పెరాలసిస్ వారి కోసం ఆవిష్కరణ

**హైదరాబాద్ :** టెక్నాలజీ సాయంతో పూర్తిగా శరీరం పక్షవాతానికి గురైన వారికి సహాయం అందించే పరికరాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు రూపొందించారు. ఈ నూతన ఆవిష్కరణ పక్షవాత రోగులకు స్వతంత్రంగా జీవించే అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ పరికరం సహాయంతో రోగులు తమ వీల్‌చైర్‌ను నియంత్రించడం, అర్జెంట్‌గా ఎదైనా అవసరం అయితే అభ్యర్థించడం, ఇంట్లోని విద్యుత్ పరికరాలను కూడా ఆపరేట్ చేయడం సాధ్యమవుతుంది. బయోమెడికల్ ఫైనల్ ఇయర్ ఇంజినీరింగ్ చదువుతున్న ఈ విద్యార్థులు రూపొందించిన ఈ ప్రాజెక్ట్‌కు 'పక్షవాత రోగుల కోసం ఇంటిగ్రేటెడ్ సహాయక సాంకేతిక వ్యవస్థ అని పేరు పెట్టారు. ఈ ఆవిష్కరణ 'హాక్-ఎ-బోర్డ్ హ్యాకథాన్' ఫైనల్‌లో మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ పరికరం పని చేయడానికి ముఖ్యంగా మూడు టెక్నాలజీలను ఉపయోగించారు. ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్ . వినియోగదారు ముఖ కదలికలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎసీ).. దీని ద్వారా ఇంటిలోని స్విచ్‌లు వంటి వాటిని నియంత్రించవచ్చు. బాహ్యంగా జత చేసిన స్క్రీన్.. ఆదేశాలను వీక్షించడానికి ఉపయోగపడుతుంది ఈ బృందంలోని హారిక అనే విద్యార్థి మాట్లాడుతూ.. మెడ కింది భాగం నుండి కండరాల కదలికను కోల్పోయిన రోగులు కుటుంబ సభ్యులపై పూర్తిగా ఆధారపడటం తప్ప

## అడ్లూరినేం అనలేదు.. ఇది బీఆర్ఎస్ కుట్ర

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ ద్వారా స్పందించారు. "అడ్లూరిపై నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. నా వాఖ్యలు వక్రీకరించారు. ఇదంతా బీఆర్ఎస్ కుట్ర. ఆ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు" అని అన్నారాయన.

ఇదిలా ఉంటే.. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఇప్పటికే ఇద్దరు మంత్రులతో మాట్లాడినట్లు తెలుస్తోంది. అదే సమయంలో మంత్రి శ్రీధర్ బాబు పొన్నం వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు.

అడ్లూరి వీడియోలో.. 'నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. పొన్నం ప్రభాకర్ మాదిరిగా నాకు అహంకారంగా మాట్లాడటం రాదు. నా వద్ద డబ్బులు లేవు. పొన్నం ఆయన తప్పు తెలుసుకుంటాడు అని అనుకున్నాను. నేను కాంగ్రెస్ జెండా నమ్ముకున్న వాడిని. మంత్రిగా మూడు నెలల ప్రొగ్రెస్ చూసుకోండి. నేను మాదిగను కాబట్టి నాకు మంత్రి పదవి వచ్చింది. పొన్నం మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలి. నేను మంత్రి కావడం, మా సామజిక వర్గంలో పుట్టడం తప్పా?..

.. నేను త్వరలోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ని కలుస్తా. నేను పక్కన కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నాడు. నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. ఇది ఎంత వరకు కరెక్ట్' అంటూ ప్రశ్నలు సంధించారు. దళితులు అంటే చిన్న చూపా? అని ప్రశ్నించారు. దీంతో, కాంగ్రెస్ పార్టీలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర కలకలం సృష్టించాయి. పొన్నం పేరిట వైరల్ అయిన వీడియోలో.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఇన్‌చార్జి మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశానికి అందరూ వచ్చారు. కానీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే చెందిన సహచర మంత్రి ఒకరు సమయానికి రాలేకపోయారు. దీంతో పొన్నం అసహనానికి లోనయ్యారు. పక్కనే ఉన్న మంత్రి వివేక్ చెవిలో.. 'మనకు టైం అంటే తెలుసు.. జీవితమంటే తెలుసు.. వారికేం తెలుసు ఆ..దున్నపోతు గానికి' అంటూ పొన్నం అన్నట్లు ఉంది.

## పొన్నం మా జాతిని అవమానించారు

**హైదరాబాద్ :** ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు మంత్రుల మధ్య వివాదాన్ని రేపాయి. మీటింగ్ లో పాల్గొన్న సందర్భంగా పొన్నం ప్రభాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. మాదిగలు అంటే అంత చిన్న చూపా అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అన్న మాటను సమర్థించుకొని ఇప్పటివరకు స్పందించలేదంటే.. పొన్నం ప్రభాకర్ విజ్ఞతకే వదిలేస్తున్నా అని అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. నీ సహచర మంత్రిని దళితుడ్ని అంత మాట అంటే చూస్తూ ఉంటావా అని వివేక్ తీరుపై సైతం అడ్లూరి అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తనకు మద్దతు తెలిపిన వారికి, స్పందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. మనకు సమయం విలువ, జీవితం గురించి తెలుసు.. కానీ వారికేం తెలుసు ఆ దున్నపోతుకు అంటూ మాట్లాడారు. ఆ సమయంలో మైక్‌లు ఆయన మాటలు బయటకు వినిపించాయి. పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనపై చేసిన వ్యాఖ్యలు, తానొక్కడిని కాదు.. మాదిగలు మొత్తాన్ని అవమానించడమే అన్నారు. 'నేను మంత్రి కావడం, మా సామాజిక వర్గంలో పుట్టడం నా తప్పా?. ఇప్పటికైనా పొన్నం ప్రభాకర్ తన తప్పును ఒప్పుకుని క్షమాపణలు చెబితే ఆయన గౌరవం పెరుగుతుంది. ఆయన లాగా అహంకారంగా మాట్లాడడం నాకు రాదు. కానీ మా జాతిని మొత్తం అవమానపరిచినంత పని చేశాడు. ఆయన చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహించక పోతే ఎలా' అని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్‌పై విమర్శలు చేస్తూనే, మంత్రి వివేక్ వెంకట్ స్వామి తీరుపై సైతం అడ్లూరి లక్ష్మణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదన్నారు. తన పక్కన వివేక్ కూర్చోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సహచర మంత్రిని, తోటి దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవమానం జరుగుతుంటే చూస్తూ కూర్చొన్నారు. కనీసం ఈ విషయాన్ని ఖండించలేదని తెలిపారుతాను త్వరలోనే ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లా అన్నారు అడ్లూరి లక్ష్మణ్. సాధ్యమైనంత త్వరలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్రం ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లను కలుస్తానని తెలిపారు. తమ సామాజిక వర్గానికి జరిగిన అన్యాయాన్ని వివరించి న్యాయం కోరతానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు.

## ఎన్డీఎస్ఏ నివేదిక మేరకే మేడిగడ్డ మరమ్మతులు

-మొదటిపేజీ తరువాయి

చెప్పుకొచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా బ్యారేజీల పునరుద్ధరణలో ఐఐటీని భాగస్వామ్యం చేస్తామని వెల్లడించారు. వర్షాకాలం అనంతరం రూపకల్పన చేసి ఒక సంవత్సరంలో వీటిని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అలాగే, కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ -2 విచారణ పురోగతిపై సమీక్షించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సమ్మక్క - సారక్క ప్రాజెక్టు, దేవదుల ప్రాజెక్టులపై సమీక్షించారు. భూ సేకరణ పరిహారంగా రూ.33 కోట్లు విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. డిండి ప్రాజెక్టుపై మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల సామర్థ్య పెంపు కోసం కొత్త విధానం సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఐఎస్‌డబ్ల్యూఆర్డ్, సీడీఓ బలోపేతంపై ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. "మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి" అని ఉత్తమ్ అన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్‌కు లైన్ క్లియర్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఇవాల నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో నవీన్ వైపే సీఎం రేవంత్‌రెడ్డి మొగ్గు చూపించనట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేస్‌లో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని.. ఉప ఎన్నికలో పార్టీ గెలుపు కోసం పనిచేస్తానంటూ బొంతు రామ్మోహన్ తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. హైదరాబాద్‌లో పార్టీ బలహీనపడిందనే అంచనాల మధ్య అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికను గెలుచుకున్న ఆ పార్టీ.. జూబ్లీహిల్స్‌లోనూ గెలుపే మంత్రంగా ముందుకెళ్లనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌లు దీనిపై ఇప్పటికే ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మంత్రులు గడ్డం వివేక్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్పొరేషన్ చైర్మన్లు, సీనియర్ నేతలు రంగంలోకి దిగి పని మొదలు పెట్టారు. బీసీ అభ్యర్థిని నిలబెట్టాలనే ఆలోచనతో పార్టీ నేతలు నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, పేర్లను పరిశీలించారు.. అయితే సీఎం రేవంత్ నవీన్ వైపే ఆసక్తి చూపించినట్లు తెలిసింది.

# సంపాదకీయం

## పౌరహక్కుల మేధావి బాలగోపాల్

పౌరహక్కుల ఉద్యమానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన ఘనత బాలగోపాల్ కే దక్కుతుంది. బాలగోపాల్ ఒక మధ్యతరగతి తెలుగు బ్రాహ్మణ దంపతుల ఎనిమిది మంది పిల్లలలో ఐదవ సంతానం- కందాళ్ళ పార్థనాథ శర్మ మరియు రాళ్ళపల్లి నాగమణి దంపతులకు బాలగోపాల్ 1952, జూన్ 10న బళ్ళారి, కర్ణాటకలో జన్మించాడు. ఆయన సోదరులలో ఒకరైన అనంత భారత సైన్యంలో డాక్టర్. . మాతామహుడు: ప్రముఖ సాహితీవేత్త రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ. ఈటీవీ2లో చాలాకాలం తెలుగు వెలుగు కార్యక్రమానికి నిర్వాహకురాలు గా ఉన్న మృణాళిని సోదరి. ఒకటి నుంచి డిగ్రీ వరకు తిరుపతిలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి, వరంగల్ లోని ఆర్ఈసీ నుంచి గణితంలో పీహెచ్‌డీ, 1980లో కాకతీయ విశ్వ విద్యాలయంలో గణిత అధ్యాకుడిగా ఉద్యోగంలో చేరిక, 1985లో ఉద్యోగానికి రాజీనామా, అప్పటి నుంచి హక్కుల ఉద్యమానికే పూర్తిగా అంకితం అయ్యారు. మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత కృషి సలిపిన ప్రముఖ హక్కుల నేత, న్యాయవాది, హేతువాది మేధావి. హైదరాబాద్ లోని గుడిమల్కాపూర్ ప్రియా కాలనీలో నివసించాడు. ఆయన భార్య వసంత లక్ష్మి ఆంధ్రజ్యోతిలో పాత్రికేయురాలు. వారికి ప్రభాత అనే కుమారుడు కలిగాడు. మానవతా విలువల కోసం పోరు సల్పుతు, ఆదివాసీ ఉద్యమం నుంచి విప్లవోద్యమం వరకు, పౌరహక్కుల ఉద్యమం నుంచి మానవ హక్కులు ఉద్యమం వరకు, కూలీ పోరాటం నుంచి భూపోరాటం వరకు అన్నిరకాల ఉద్యమాలతో పెనవేసుకు పోయిన నాయకు డాయన. ఎక్కడ అన్యాయం, వివక్ష, అణిచివేత, అసమానతలు కనిపించినా నిష్కర్షగా, నిక్కచ్చిగా, నిర్భయంగా పోరాడారు. ఈ క్రమంలో వచ్చిన బెదిరింపుల్ని ఏనాడూ లెక్కచేయలేదు. ఆయనపై ఎన్నోసార్లు భౌతిక దాడులు జరిగినా రెట్టించిన ఉత్సాహంతో పనిచేశాడు. బూటకపు ఎన్‌కౌంటర్లను వెలుగు లోకి తేవడంతో పోలీసులు ఆయనపై నక్సలైట్‌గా ముద్ర వేశారు. కొత్తగూడెంలో ఓసారి ఆయనపై దాడికి పాల్పడిన పోలీసులు చనిపోయాడని భావించి, మురికి కాల్వలో పడేసి వెళ్లగా పీడీఎస్‌యూ కార్యకర్తలు ఆయన్ను కాపాడారు. ఆయన మానవ హక్కుల ఉద్యమంతో పూర్తిగా సంబంధం కలిగి ఉన్న తరువాత చాలా కాలం తరువాత న్యాయవాదిగా మారడానికి ఎంచు కున్నాడు. బాలగోపాల్ 1983 మరియు 1997 మధ్య ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ (ఎపిసిఎల్సి) ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఎపిసిఎల్‌సి లో అభిప్రాయ భేదాల తరువాత, అతను ఎపిసిఎల్‌సిని వదిలి మానవ హక్కుల ఫోరంను ఏర్పాటు చేశాడు. 26 సంవత్సరాల కాలంలో, అతను ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ దళాలు వేలాది మంది చట్టవిరుద్ధ హత్యల కేసులను నమోదు చేశాడు. 1980 ల చివరలో మావోయిస్టులు చేసిన కిడ్నాప్ వరుస సందర్భంగా, అప్రమత్తమైన సంస్థ ప్రజా బంధు ( ?ఫ్రెండ్స్ ఆఫ్ ది పీపుల్ ) ఆయనను అపహరించి, ఇద్దరు పోలీసు అధికారులను నక్సలైట్ కస్టడీ నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసులతో సంబంధాలున్నాయని అనుమానించిన ఈ సంస్థ, అపహరణకు గురైన పోలీసులను తిరిగి ఇచ్చిన తర్వాతే ఆయనను విడుదల చేసింది. బాలగోపాల్ 90 దశక ప్రారంభం వరకు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురించిన అనేక వ్యాసాలలో మాండలిక మార్క్సిస్ట్ పద్ధతిని అనుసరించాడు. సోవియట్ యూనియన్ పతనంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలగోపాల్ సమాధానాల కోసం మార్క్సిజంలో మానవతావాద సంప్రదాయాలను అన్వేషించడం ప్రారంభించాడు. 90 వ దశకంలో ఆయన వ్యాసాలు ఈ మార్పును ప్రతిబింబిస్తాయి. రాజ్యహింస తోపాటు ప్రైవేటు హింసను ఆయన వ్యతిరేకించాడు. నక్సల్బరీ ఉద్యమానికి ఎంతోమంది కార్యకర్తలను అందించిన ఆయన ఆ తర్వాత క్రమంలో విప్లవపార్టీల వైఖరిని తప్పుబట్టారు. ప్రజలకు చేరువకావడంలో ఎం.ఎల్ పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. ఆయన రాసిన 'నక్సల్బరీ ఉద్యమం, గమ్యం, గమనం', 'చీకటి కోణం' పుస్తకాలు సంచలనం సృష్టించాయి. మావోయిస్టుల హింస చర్యలపై ఆయన బహిరంగంగా విమర్శించడం నక్సలైట్ల నుండి తీవ్ర విమర్శలను ఆకర్షించింది. పశ్చిమ బెంగాల్‌లోని లాల్ ఘడ్ లో జరిగిన హింసపై ఆయన చేసిన వ్యాఖ్యల తరువాత, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వర్ రావు... బాలగోపాల్‌ను లాల్ గఢ్ నిరోధక ప్రాంతాన్ని సందర్శించి నిజమైన చిత్రాన్ని తెలుసుకోవాలని సవాలు చేశాడు. ఆయన 2008 లో భారతదేశ ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి సవాళ్ళపై నిపుణుల సమూహంలో సభ్యుడిగా పనిచేశాడు. మానవ హక్కులు అవిభక్త మైనవని ఆయన నమ్మాడు. అతను తన సరళమైన జీవనానికి మరియు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో క్రమం తప్పకుండా కనిపించే విశ్లేషణాత్మక వ్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. ఇపిడబ్ల్యులోని అతని కథనాలలో ఇందిరా గాంధీ పాలన, రిజర్వేషన్ల సమస్య, వివిధ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు మానవ హక్కుల ఉల్లంఘన, గుజరాత్ అల్లర్లు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, భూసేకరణ, ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ, వైయస్ఆర్ ప్రభుత్వం మరియు సిపిఐ-మావోయిస్టుల మధ్య చర్చలు తదితరాలతో ఆయన పాత్ర విడదీయరానిది. రాడికల్ విప్లవం కోసం తాము కృషి చేస్తున్నామని చెప్పుకునే వారి మానవ హక్కుల ఉల్లంఘనను ఆయన తెలుగు వ్యాసం 'చీకటి కోణాలు' లో ప్రత్యక్షంగా ప్రశ్నించారు. మానవ హక్కుల ఫోరం ఏర్పడిన తరువాత, అతను తన కార్య కలాపాలను విస్తరించాడు. జమ్మూ కాశ్మీర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ మరియు ఒరిస్సాలో తీవ్రమైన సామాజిక గందరగోళానికి గురైన ప్రాంతాలను సందర్శించాడు. ఒరిస్సాలో అతని నిజనిర్ధారణ బృందాలు రాయగడ జిల్లాను సందర్శించాయి. ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీల పనితీరులో ఉన్న వంచనను ఆయన విశ్లేషించాడు, బహిర్గతం చేశాడు. బాల గోపాల్ దాదాపు ఒక దశాబ్దం క్రితం న్యాయశాస్త్రం అభ్యసించడం ప్రారంభించాడు. పోలీసులు హత్యలను ఎదుర్కోవటానికి సంబంధించిన డజన్ల కొద్దీ కేసులను వాదించాడు. ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న పోలీసులపైన హత్యానేరం నమోదు చేయాలని ఆయన గట్టిగా వాదించి విజయం సాధించాడు. ఈ రాష్ట్రంలో ఆయన అడుగుపెట్టని పల్లె లేదు, పట్టణం లేదు. అరణ్యాల నుంచి జనారణ్యాల వరకూ ఎక్కడ ఏ సమస్య తలెత్తినా ఆయన తప్పని సరిగా ఆ ప్రాంతానికి వెళ్లి అధ్యయనం చేసేవాడు. అందుకే మన భౌగోళిక, నైసర్గిక స్థితిగతులపై ఆయనకున్న జ్ఞానం అపారం.ఆయన అక్టోబర్ 8, 2009 రాత్రి హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో గుండెపోటుతో మరణించాడు.

# జర్నలిస్టులకు మార్గదర్శి కేశవ పిళ్ళై

దీవాన్ బహదూర్ పట్టు కేశవ పిళ్ళై (అక్టోబరు 8, 1860 – మార్చి 28, 1933) భారతీయ పాత్రికేయుడు, రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు. పట్టు కేశవపిళ్లే తమిళనాడు లోని ఉత్తర ఆర్కాటు జిల్లాలో వేంకటా చలం, సుబ్బమ్మ దంపతులకు 1860, అక్టోబరు 8వ తేదీన జన్మించాడు. మద్రాసులో ఆయన విద్యాభ్యాసం జరిగింది. ఆయన హిందూ పత్రికలో విలేఖరిగా తన వృత్తిని ఆరంభించాడు. అనంతపురం జిల్లా, గుత్తిలో కరెస్పాండెంటుగా ఆయన 1883లో తన 22వ యేట నియమించ బడ్డాడు. గుత్తిలో స్థిరపడటం వలన పట్టు కేశవ పిళ్లెను ప్రజలు "గుత్తి కేశవపిళ్లె"గా పిలువ సాగారు. 1893, అక్టోబర్ 4వ తేదీన బ్రిటిష్ సైనికుల అత్యాచారం నుండి యిద్దరు హిందూ మహిళలను రక్షించే క్రమంలో, గుత్తిలోని రైలుగేటు కీపర్ గూళిపాలెం హంపన్న ప్రాణాలొడ్డాడు. ఈ సంఘటనలో బ్రిటిష్ సైనికులు హంపన్నను కాల్చి చంపారు. ఆ సంఘటన గురించి గుత్తి కేశవపిళ్లే హిందూ పత్రికకు వార్త పంపగా అది ప్రముఖంగా ప్రచురింప బడింది. ఆ వృత్తాంత మంతా హిందూ పత్రికలో రావడంతో ఇంగ్లీషు వారు ఆంగ్లేయులకు ఏర్పరిచిన ప్రత్యేకమైన ప్రతిపత్తులతో కూడిన కోర్టులో విచారణ జరిపించారు. అప్పట్లో కేశవపిళ్లే గుత్తిలో సెకెండ్ గ్రేడ్ ప్లీడర్‌గా ప్రాక్టీసు చేసేవాడు. ఈ సంఘటన గురించి బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా వాదించాడు. అక్కడ ఉన్న జ్యూరీ వారిలో అధికభాగం ఆంగ్లేయులు, మిగిలిన కొందరు వారిపై జీవనము ఆధారపడిన దుబాసీలు. కోర్టులో ఆ స్త్రీలు వ్యభిచారులని, హంపన్న వ్యభిచరింప జేసే వ్యాపారియని వ్యభిచారం విషయంలో డబ్బు ఎక్కువ తక్కువల్లో తమను కొట్టవచ్చాడని, ఆత్మరక్షణార్థం తాము కాల్చామని వాదించారు. వాదనలు నడుస్తూండగానే ఈ కేసుకు వ్యతిరేకంగా హిందూ పత్రికలో చాలా వార్తలు, అభిప్రాయాలు వచ్చాయి. చివరకు ఈ కేసులో వ్యభిచార వ్యవహారంలో తేడా రావడంతోనే ఈ ఘటన జరిగిందని, హంపన్న అమాయకుడేమీ కాదన్న వ్యాఖ్యలు చేస్తూ ఈ నేపథ్యంలో ఆంగ్ల సైనికుల దోషం ఏమీ లేదని తేల్చి, నిర్దోషులుగా విడిచి పెట్టాయి. ఇది జాత్యహంకారానికి ఉదాహరణ అంటూ హిందూ దినపత్రిక తీవ్రంగా ఖండించింది. స్థానికులు



వీరుడైన హంపన్నపై ఇటువంటి ఘోరారోపణ చేయడాన్ని సహించలేక ఓ స్మారక చిహ్నం నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీనికి హిందూ పత్రిక సహకరించి, తమ పత్రిక ద్వారా విరాళాల కోసం ప్రయత్నాలు సాగించింది. గ్రామస్థులు, హిందూ పత్రికవారూ విరాళాలిచ్చిన దాతల సహకారంతో హంపన్న స్మారక చిహ్నాన్ని నిర్మించారు. స్మారక సంఘం వారు స్మారక చిహ్నం నిర్మాణానికి తొమ్మిది చదరపు టడుగుల స్థలాన్ని కొనుగోలు చేసి, దానిపై ఏడడుగుల ఎత్తుగల రాతిస్తంభం నిలబెట్టి, దానికి ఓ స్మారక ఫలకాన్ని వ్రాయించి పెట్టారు. చుట్టూ ఆవరణ గోడ కూడా కట్టించారు. డిప్యూటీ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ సూపరింటెండెంట్ అయిన లెగ్గట్ ఈ స్మారక చిహ్నాన్ని చూసి చాలా ఆగ్రహించారు. దీనిని ఎలాగైనా తొలగించాలని సిఫారసు చేస్తూ చెన్నపట్టణ ప్రభుత్వం వారికి వ్రాశారు. గుత్తి విలేఖరి యైన కేశవపిళ్లెపై రాజద్రోహ నేరం కింద కేసు నమోదు చేయాలని ప్రయత్నాలు చేశారు. ఐతే ఇవేవీ జరగలేదు. మద్రాసు గవర్నర్ వెన్లక్ ప్రభుత్వం హంపన్న స్మారక చిహ్నం ఏమీ చేయరాదన్న ఉత్తర్వు చేసింది. ఈ సంఘటనతో హంపన్నతో పాటుగా గుత్తి కేశవపిళ్లే కూడా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాడు. హంపన్న వృత్తాంతంతో ఆయనను స్థానిక ప్రభుత్వం గుర్తించి అనంతపురం, కర్నూలు, బళ్ళారి జిల్లాలకు జిల్లా బోర్డు సభ్యుడిని చేసింది. 1916–17లో ఇతడు కాంగ్రెస్ సభ్యునిగా చురుగ్గా పని చేశాడు. మద్రాసు శాసన మండలి సభ్యునిగా ఎన్నుకో బడ్డాడు. ఆయన గుత్తి తాలూకా బోర్డు ఉపాధ్యక్షుడిగా కూడా పని చేశాడు. మద్రాసు ఫారెస్ట్ సభ్యుడిగా సేవలను అందించాడు. శ్రీలంకలోని భారతీయ వర్తకుల కోరిక మేరకు అక్కడికి వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను సమర్పించాడు. 1885లో బొంబాయిలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ ప్రథమ మహాసభకు అయన హాజరయ్యాడు. కేశవ పిళ్ళై గుత్తి నగరపాలికకు ఎన్నికై, నగర పాలిక సభ్యుడుగా పనిచేశాడు. చివరకు ఆయన నగర పాలికలకు ప్రాతినిధ్యం వహించడానికి మద్రాసు శాసన మండలికి ఎన్నికయ్యాడు. కేశవ పిళ్ళై తన తొలినాటి నుండి రాజకీయాల్లో ఆసక్తి చూపాడు. 1885, డిసెంబరు 28న బొంబాయిలో జరిగిన తొలి భారత జాతీయ కాంగ్రెసు సమావేశంలో, గుత్తి పట్టణ ప్రతినిధిగా పాల్గొన్నాడు. ఆ తర్వాత మరింత తీవ్రవాద పద్ధతులను అవలంబించి కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్ళాడు. ఆయన జస్టిస్ పార్టీని, ద్రవిడ ఉద్యమాన్ని గట్టిగా వ్యతిరేకించాడు. కేశవ పిళ్ళై మద్రాసు శాసన మండలిలో చాలాకాలం పాటు పనిచేశాడు. సభలో అనేక సంస్కరణా ప్రతిపాదనలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు దక్కుతుంది. పానగల్ రాజా ప్రభుత్వం ఆమోదించిన జైలు మార్గదర్శకాలు, జైలు కమిషన్ యొక్క ప్రధాన రచయిత పిళ్ళై. మద్రాసు అటవీ కమిషన్ సృష్టికర్త కూడా ఆయనే. ఆ తర్వాత కేశవ పిళ్ళై శాసనమండలి ఉపాధ్యక్షుడిగా కూడా ఎన్నికై, ఆ హోదాలో కొంతకాలం పని చేశాడు. ఆయన సేవా దృక్పథాన్ని గుర్తించి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం రావు బహద్దూర్ బిరుదుతో సత్కరించింది.

# ఐఎఫ్ సేవలు ప్రశంసనీయం



భారత వైమానిక దళ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 8న నిర్వహించబడుతుంది. భారతీయ వైమానిక దళం (ఇండియన్ ఎయిర్ ఫోర్స్) 1932, అక్టోబరు 8వ తేదీన స్థాపించబడి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద వైమానిక దళంగా పేరు పొందింది. అంతటి శక్తివంతమైన వైమానిక దళం సేవలను గుర్తిస్తూ ప్రతిఏటా అక్టోబర్ 8న భారత వైమానిక దళ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. 1932, అక్టోబర్ 8న ఏర్పడిన భారత వైమానిక దళం బ్రిటీష్ తరపున రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నది. దానికి గుర్తుగా 1945లో రాయల్ భారత వైమానిక దళంగా మార్చబడింది. 1950లో గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన తరువాత భారత వైమానిక దళంగా రూపాంతరం చెందింది. 1933 ఏప్రిల్ 1న భారత వైమానిక దళానికి తొలి ఎయిర్‌క్రాఫ్ట్ వచ్చింది. తొలినాళ్ళలో కేవలం ఐదు మంది పైలట్స్, ఒక ఆర్ఏఎఫ్ మాత్రమే ఉండేవారు. మొత్తం ఐదు ఆపరేషనల్ కమాండింగ్ కేంద్రాలను కలిగిన ఐఎఫ్‌కు 1,130 కంబోట్ 1,700 నాన్ కంబోట్ ఎయిర్‌కాఫ్ట్‌లు ఉన్నాయి. ప్రపంచం లోనే నాలుగో అతిపెద్ద వాయు సేనగా భారత వైమానిక దళం పేరు గడించింది. తనకు అవసరమైన సిబ్బందికి అధునాతన శిక్షణ ఇచ్చుకోవడం లోను, అధునాతన యంత్ర సామాగ్రిని సమకూర్చు కోవడం లోను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ముందంజలో ఉండటమే కాకుండా.. ప్రపంచ దేశాలతో పోటీ పడుతోంది. ఇండియన్ ఎయిర్ ఫోర్సుకు తొలి ఐదుగురు పైలట్స్‌గా విధులు నిర్వహించిన ఘనత హరీష్ చంద్ర సిర్కార్, సుబ్రొతో ముఖర్జీ, భూపేంద్ర సింగ్, అజాద్ భక్షా అవాన్, అమర్జీత్ సింగ్‌లు వైమానిక చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. ఆ తర్వాత సుబ్రతో ముఖర్జీ తొలి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. తర్వాత రెండో ప్రపంచ యుద్ధానికి ముందు.. అంచలం చెలుగా మరింత మంది సిబ్బందిని ఐఎఫ్ నియమించు కుంది. వారిలో ఇంజనీర్, కే.కే.ముజుందర్, నరేంద్ర, దల్జీత్ సింగ్, హెన్రీ రంగనాథన్, ఆర్.హెచ్.డి సింగ్, బాబా మెహర్ సింగ్, ఎస్.ఎన్.గోయల్, ప్రిత్‌పాల్ సింగ్, అర్జన్ సింగ్‌లు అగ్రగణ్యులు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో భారత వాయుసేన క్రియాశీలక పాత్రను పోషించింది. తొలి వైమానిక దళ దాడి అర్కన్ ప్రాంతంలోని జపనీస్ సైనిక స్థావరంపై జరిపింది. ఈ యుద్ధం తర్వాత ఐఎఫ్‌ను అంచలం చెలుగా వృద్ధి చెందింది. యూఎస్‌కు చెందిన వుల్టీ వెంగీయన్స్, బ్రిటీష్ హాకర్ హరీకేన్, వెస్ట్‌లాండ్ లైసండర్ వంటి అధునాతన ఎయిర్ క్రాఫ్ట్‌లు ఐఎఫ్‌లో వచ్చి చేరాయి. అంతేకాకుండా.. భారతావనిపై పొరుగు దేశాలు దాడికి తెగబడినపుడల్లా భారత వాయుసేన కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా.. 1960లో ఏర్పడిన కాంగో సంక్షోభ సమయంలోను, 1962లో జరిగి ఇండో-చైనా పోరు సమయం లోను, కాశ్మీర్ కోసం 1965లో పాకిస్తాన్‌తో జరిగి యుద్ధ సమయంలోను, 1971లో జరిగిన బంగ్లాదేశ్ విముక్తి పోరాటం లోను, 1984లో జరిగి ఆపరేషన్ మేఘదూత్ లోను, 1988లో ఆపరేషన్ కాక్టస్ లోను, 1999లో జరిగిన ఆపరేషన్ సఫేద్ సాగర్ (కార్గిల్ వార్) సమయాల్లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సేవలు ప్రశంసనీయం. భారత వైమానిక దళంలో ప్రస్తుతం ఉన్న ఎయిర్ క్రాఫ్ట్‌లలో మిగ్-21, హాల్-హెచ్‌జెటి - 36, హెచ్‌జెటి-16 కిరణ్, హెచ్‌పిటి-32 దీపక్, ఇయూషిన్ ××-78 ఎంకెఎల్, ఇయూషిన్ ××-76, అంటోనోవ్ ఎఎన్-32, అవ్రో-748, డిఓ-228, ఇఆర్‌జె-135, బోయింగ్ -737, ఎంఐ-8, ఎంఐ-17, ఎంఐ-35, ఎంఐ-26, హెచ్ఎఎల్ చేతక్, హెచ్ఎఎల్ చీటా, హెచ్ఎఎల్ ధృవ్, సుకోయ్-30, మిరజ్-2000, మిగ్-29, జగర్, మిగ్-27, మిగ్-23 తేజాస్, హెచ్ఎఎల్ లైట్ కంబొట్ హెలికాప్టర్, బహాళ రవాణా, ఐఎల్-76 రకం ఎయిర్ క్రాఫ్ట్‌లతో పాటు. స్వదేశ ఎయిర్‌క్రాఫ్ట్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ హాక్ ఎంకే-132 రకం వంటి పలు రకాలు వాయుసేన అమ్ముల పొదిలో ఉన్నాయి. 1.70 లక్షల మంది సిబ్బందితో, 1300 విమానాలతో భారత వైమానిక దళం ప్రపంచంలోనే నాలుగవ పెద్ద వైమానిక దళంగా ప్రసిద్ధి పొందింది. భారత వైమానిక దళంలో ఐదు ఆపరేషన్ కమాండ్‌లు, రెండు ఫంక్షనల్ కమాండ్‌లు ఉన్నాయి. ఆపరేషన్ కమాండ్‌లు: 1.సెంట్రల్ ఎయిర్ కమాండ్, అలహా బాద్‌బీ 2.ఈస్టర్ న్ ఎయిర్ కమాండ్, షిల్లాంగ్‌బీ 3.సదరన్ ఎయిర్ కమాండ్, తిరువనంత పురంబీ 4.సౌత్ వెస్టర్న ఎయిర్ కమాండ్, గాంధీనగర్‌బీ 5.వెస్టర్న ఎయిర్ కమాండ్, న్యూఢిల్లీబీ డిఫెన్స్ రీసెర్చ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. దీన్ని 1958లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ క్షిపణులను తయారు చేయడంలో ప్రధానపాత్ర వహిస్తుంది. మన దగ్గర ఉన్న క్షిపణుల్లో బ్రహ్మోస్.. సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఇది ధ్వని కంటే వేగంగా ప్రయాణిస్తుంది. దీన్ని భారత్, రష్యాలు సంయుక్తంగా నిర్మించాయి. భారతదేశం లోని బ్రహ్మపుత్ర, రష్యాలోని మాస్కోవా నది పేర్ల మీద ఈ క్షిపణికి బ్రహ్మోస్ అని పేరు పెట్టారు. దీని పరిధి 290 కిలోమీటర్లు. ఇది 2.5 నుంచి 2.8 మ్యాక్ వేగంతో ప్రయాణిస్తుంది. నిర్భయ్ అనే సబ్‌సోనిక్ క్షిపణి.. ధ్వని వేగం (1 మ్యాక్) కంటే తక్కువ వేగంతో ప్రయాణిస్తుంది. దీని పరిధి 1,000 కి.మీ. భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత పాకి స్తాన్‌తో 1947, 1965, 1971, 1999లలో నాలుగుసార్లు యుద్ధాలు చేసింది. 1971లో పాకిస్తాన్‌ను ఓడించి, బంగ్లాదేశ్ ఏర్పాటుకు కారణమైంది. 1962లో చైనాతో యుద్ధం చేసింది. భారత రక్షణ వ్యవస్థలో త్రివిధ దళాలు ఉన్నాయి. అవి.. సైనిక దళం, వైమానిక దళం, నావికా దళం. భారత రక్షణ దళాల అధిపతి (సుప్రీం కమాండర్) రాష్ట్రపతి. రక్షణ దళాలు కేంద్ర రక్షణ శాఖ మంత్రి ఆధీనంలో ఉంటాయి. ప్రస్తుత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. త్రివిధ దళాల ప్రధాన కార్యాలయాలు న్యూఢిల్లీలో ఉన్నాయి.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్




**రూ.1.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,అక్టోబర్ 07(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ అభివృద్ధిలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్లో ఇందిరానగర్ సీతారామకాలనీ సాయిరాంనగర్ కాలనీ రాఘవేంద్రనగర్ కాలనీలో రూ.1.20 కోట్లతో నిర్మించే సిసి రోడ్ల పనుల శంకుస్థాపనకు ముఖ్యఅతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని డివిజన్లోని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దశలవారీగా ఒక ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.ప్రతినిత్యం ప్రజలతో మమేకమై పనులు చేస్తున్నారని వారిని అభినందించారు.అదేవిధంగా డివిజన్లో సుమారు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని,మిగతా 20 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...డివిజన్లో కార్పొరేటర్,ఎమ్మెల్యే ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని డివిజన్ కి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలుచేయాలి




**బిజెపి పార్టీ కిసాన్ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షులు రావుల మాణిక్ ప్రభు**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్07(సూర్యరేఖ)** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విదంగా వరంగల్ రైతు డిక్లరేషన్లో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి గత 22 నెలలుగా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్న నేపథ్యంలో హామీలను నెరవేర్చేలా చూడాలని కోరుతూ బిజెపి పార్టీ కిసాన్ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షులు రావుల మాణిక్ ప్రభు ఆధ్వర్యంలో రైతుల పక్షాన రైతులతో కలిసి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అసిస్టెంట్ డిప్యూటీ కలెక్టర్ ఈ వెంకటాచారికి మెమొరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాము అధికారంలోకి రాగానే సమగ్ర పంటల బీమా పథకాన్ని,రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ,అధికారంలోకి వచ్చి 22 నెలల పాలన గడుస్తున్నా నేటి వరకు పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. కేంద్రంలో సరేంద్రమోడి ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పంటల బీమా యోజన) పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాబులోకి తీసుకురాకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అన్నారు.రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్, రబీ కలుపుకుని ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని మ్యానిపెస్టోలో పేర్కొని,నేటి వరకు కాలయాపన చేసి ఖరీఫ్,రబీకు కలిపి రూ.12,వేలకు కుదిస్తూ అధికారంలోకి వచ్చిన నుండి నేటి వరకు మూడు పంటలకు ఎగనామం పెట్టి,స్థానిక సంస్థల ఎన్నికలలో రైతు వ్యతిరేకరకు,భయపడి ప్రస్తుత ఖరీఫ్క ఎకరాకు కేవలం రూ.6,వేలు మాత్రమే విడుదల చేయడం అన్యాయం అన్నారు. రుణమోఫీ కానటువంటి రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని యాసంగి సీజన్లో కొన్న ధాన్యానికి వెంటనే బోనస్ చెల్లించాలని ప్రధానమంత్రి భీమాని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధిక వర్షాలు కురిసి నష్టపోయిన పంటలకి పరివారం చెల్లించాలని యాసంగి సీజన్ స్టార్ట్ అవుతున్న సందర్భంగా రైతు భరోస డబ్బులు వెంటనే ఇయ్యాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కా కృష్ణగుప్తా కార్వాన్ నియోజకవర్గం కన్వీనర్ గోదా లక్ష్మీకాంత్ యాదవ్,గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు రమణ,జియాగూడ డివిజన్ అధ్యక్షులు రామలిం, తదితర రైతులు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితం..అందరికీ ఆదర్శం

**ఘనంగా వాల్మీకి మహా ఋషి జయంతి వేడుకలు..**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్07(సూర్యరేఖ)** రామాయణ మహాకావ్య రచయిత వాల్మీకి మహర్షిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు అన్నారు. నాంపల్లి ప్రాంతంలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శ్రీవాల్మీకి మహా ఋషి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనందగౌడ్,బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేష్,బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభుపూజారి,లు పాల్గొని వాల్మీకి మహా ఋషి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన చరిత్రను మననం చేసుకున్నారు.వాల్మీకి మహర్షి రామాయణ గ్రంథాన్ని రచించి పరిపూర్ణమైన



విలువలను సమాజానికి అందించారని కొనియాడారు.మానవతా విలువలు,ఉన్నతమైన ఆదర్శాలను మనిషికి అడుగడుగునా బోధించేలా రామాయణ కావ్యాన్ని రచించారని తెలిపారు.నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు.

## పంటపొలం ఏంపాపం చేసింది.?



**కొల్చారం,అక్టోబర్07(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన విట్టడి నరేందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి,విట్టడి యశోద భర్త కిష్టారెడ్డి గ్రామ శివారులో చింతల గడ్డ వద్ద పొలం సర్వేనెంబర్ 443/ ఈ 21 పొలంలో మా పాలివారు పొలానికి గడ్డి మందు కొట్టి నష్టం చేశారని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎకరా పొలం సాగు చేయడానికి సుమారు రూ.60 వేలు ఖర్చు చేశామని,జెసిబి ద్వారా రాళ్లను తీయించి, నాటు వేస్తే,నాటు వేసిన పొలానికి గడ్డి మందు కొట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన తెలిపారు.అధికారులు,గ్రామ పెద్దలు స్పందించి మాకు న్యాయం జరిగేలా చూడాలని విట్టడి నరేందర్ రెడ్డి విలేకరులతో వాపోయారు.పంట పొలం ఏం పాపం చేసిందని ఆయన బాధను చెప్పుకున్నారు.

## వెలుగుగుట్ట శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు..



**ఉప్పల్,అక్టోబర్ 07(సూర్యరేఖ)** ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద గల శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం వెలుగుగుట్టలో మంగళవారం ధర్మకర్తల మండలి చైర్మన్,సభ్యులు,అర్చకుల సమాఖ్యలో ఈవోలు హుండీ లెక్కింపు చేశారు.పది రోజులకు గాను హుండీలో ఉన్న నగదును లెక్కించగా రూ.47,570 వచ్చింది.ఈ కార్యక్రమంలో శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం ఈవోలు కె.వెంకన్న,ఏ.రమాదేవి,ధర్మకర్తల మండలి చైర్మన్ జన్ను రఘు ధర్మకర్తలు ఆర్.శ్రీకాంత్ రెడ్డి,ప్యాట మురళీకృష్ణ అర్చకులు కే.రమేష్,కే.ఫణికుమార్ పరుశురాం వాచ్మెన్ భక్తులు ఎం.మల్లారెడ్డి,అనన్య జి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.వచ్చిన నగదును దేవాదాయశాఖకు జమ చేస్తామని వారు వెల్లడించారు.నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసిన భక్తులకు ధర్మకర్తల మండలి సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు వెల్లడించారు.

## మల్లాపూర్ పలు కాలనీల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం..

**మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**





**ఉప్పల్,అక్టోబర్ 07(సూర్యరేఖ)** మల్లాపూర్లోని పాలు కాలనీల్లో బాక్స్ డ్రెయిన్ పూడికతో మంచి నీటి పైప్ పగలడం వల్ల సుమారు వారం రోజులుగా ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల కష్టాలను గుర్తించిన మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ సొంత నిధులతో తాగునీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసి స్థానికులకు నీళ్లు అందించారు. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ...బాక్సుడైన్ పూడుకు పోవడం వల్ల వారం రోజులుగా పలు కాలనీలో మంచినీటి సరఫరా జరగడంలేదని,స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో స్పందించి సొంత నిధులతో పైప్ లైన్ వ్యవస్థను బాగు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాటర్ బోర్డు ఏఈ.శ్రీరాజ్, శ్రీనివాస్,సురేష్, మైథిల్,కాలనీ వాసులు సాయికిరణ్ గౌడ్ సేవాభావాన్ని అభినందించారు.

# ఆధార్ కార్డు కష్టాలు తప్పేది ఎప్పుడు.?

## ఆధార్ కార్డులో మార్పులు,చేర్పుల కోసం పడికాపులు కాస్తున్న ప్రజలు..

## గ్రామాలలో తాత్కాలిక సెంటర్లు ఏర్పాటు చేయాలని లబ్ధిదారుల వేడుకోలు..

**నిజాంపేట,అక్టోబర్07(సూర్యరేఖ)** మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాల ప్రజలకు ఆధార్ కార్డు కష్టాలు తప్పడం లేదు.నిజాంపేట నూతన మండలం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతున్న ఆధార్ కార్డులో రామాయంపేట మండలం ఉండడంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో ఉమ్మడి రామాయంపేట మండలం ఉండడంవల్ల అప్పట్లో నిజాంపేట మండల ప్రజలందరికీ రామాయంపేట మండల పేరిట ఆధార్ కార్డులు జారీ చేయడం జరిగింది.అంతలోనే నిజాంపేట నూతన మండలం ప్రకటించడంతో అప్పటి ఆధార్ కార్డులో రామాయంపేట మండలం ఉండడం వల్ల మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఆధార్ కార్డుల కొరకే ప్రతి గ్రామంలో తాత్కాలిక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి మార్పులు చేర్పులు చేసేవారని ఇప్పుడు అలా చేయకపోవడంతో నిజాంపేట మండల ప్రజలు రామాయంపేట దుబ్బాక,లేదా బీబీపేట,వెళ్లాల్సి పరిస్థితి నెలకొంది. నిజాంపేటలో తాత్కాలిక సబ్




ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటికీ ఆధార్ సెంటర్ నిర్వాహకుడు రెసిడెన్షియల్ సర్టిఫికెట్ లేకుండా ఆధార్ కార్డు మార్పులు చేర్పులు చేయడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. నిజాంపేట మండలానికి చెందిన వారిమై ఉండి నిజాంపేట మండలం పేరు మార్పించుకునేందుకు రెసిడెన్షియల్ ఎందుకని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.రెసిడెన్షియల్ సర్టిఫికెట్ కొరకు అప్లైచేసి రెండు మూడు రోజులు అవుతున్న సర్టిఫికెట్ రావడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఆధార్ కార్డుకు సంబంధించి ప్రత్యేక చొరవతో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూసేలా చర్యలు చేపట్టాలన్నారు.

# స్థానిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలి







**మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్..**

**నిజాంపేట,అక్టోబర్07(సూర్యరేఖ)** స్థానిక ఎన్నికల నేపథ్యంలో నిజాంపేట మండలంలోని సమస్యతకతమైన గ్రామాలను సందర్శించడం జరిగిందని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు.ఈ మేరకు సోమవారం నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ప్రైమరీ స్కూల్ తో పాటు,చల్మెడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల బిల్డింగ్ లను సందర్శించామన్నారు. స్థానిక గ్రామపంచాయతీ జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికలు గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని ఓటర్లకు అధికార యంత్రంగానికి సూచించారు. గ్రామాల్లోని ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్,ఎంపీడీవో రాజిరెడ్డి,ఎస్సై రాజేష్,ఇన్చార్జ్ ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండ అక్రమంగా ఇసుక తోడేస్తున్న అధికారులకు పట్టదా.!

**అనుమతులపై అధికారుల వివరణ కోరగా పొంతనలేని సమాధానం..**



**నారాయణపేట, అక్టోబర్07(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండల పరిధిలోని, పూసల్ పాడు,గ్రామ సమీపాన ఉన్న కోయిల్ సాగర్ వాగు నుండి,ఎలాంటి అనుమతులు లేకుండ పూసలపాడు గ్రామానికి చెందిన వ్యక్తులు కొందరు అక్రమంగా వాగులో శనివారం నుండి ఇసుకను తోడేస్తున్నారు.దాదాపు నాలుగురోజుల నుండి ట్రాక్టర్లద్వారా తరలిస్తు గ్రామంలో పగలు ఇండ్ల దగ్గర, వారి పొలం దగ్గర డంపుచేస్తూ రాత్రివేళ చుట్టు పక్కల ఉన్న గ్రామాలలో విక్రయిస్తూ వచ్చిన డబ్బులతో లబ్ధిపొందుతున్న అక్రమ ఇసుక వ్యాపారులు.ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.ఇది ఇలా ఉండగా అధికారుల కనుసైగల్లో కొందరు అక్రమ ఇసుకకు పాల్పడుతున్నారని అనుమానం వ్యక్తం అవుతుంది.అందులో భాగంగా పూసల్ పాడు రాకొండ గ్రామాల మీదుగ వెళ్లిన కోయిల్ సాగర్ వాగులో ప్రస్తుతం ఇప్పుడుఉన్న భారత్ బెంజ్ లు చైన్ హిటాచి మిషన్లను వాగులో నుండి అధికారులు తొలగించాలని,లేని యెడల ఏ అర్ధరాత్రి సమయం లో నైనా భారత్ బెంజిలా సహాయంతో అక్రమఇసుక కొనసాగిస్తారని పలువురు గ్రామస్తులు తెలిపారు.

# డ్యూయల్ డిగ్రీ కోర్సులో ప్రవేశానికి ఈనెల 9న వాక్ ఇన్ కౌన్సెలింగ్

**వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 07 (సూర్యరేఖ)**ఈనెల 9వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ,లు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ బిఎస్సి (ఆనర్స్)అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశం కోసం వాక్ ఇన్ కౌన్సిలింగ్ ను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ తెలిపారు.అక్టోబర్ 9వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్నారై/ఎన్నారై ప్రాయోజిత కోటా బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్,బిటెక్ (ఫుడ్ టెక్నాలజీ), బిటెక్(అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) బీఎస్సీ(ఆనర్స్),కమ్యూనిటీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరగనుందని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.ఈ రెండు కౌన్సిలింగ్,లు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగ కేంద్రంలో నిర్వహించనున్నట్లు విద్యాసాగర్ వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు,వెబ్ సైట్లో పేర్కొన్న రుసుముతో కౌన్సిలింగ్ కు హాజరు కావాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో చూడవచ్చని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ తెలిపారు.

## శ్రీవాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం...

**సతీష్ బాడ్ల.**




**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 07(సూర్యరేఖ)** ఆదికవి శ్రీవాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ అణగారిన తరగతుల న్యాయ హక్కుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి,భారతీయ జనతా పార్టీ అనుబంధ ఎస్సీ మోర్చ తెలంగాణ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల,లు అన్నారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి,బోయవాణిగా జీవితం గడిపి,సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి యని,ప్రతి ఒక్కరికి అయన స్ఫూర్తి ప్రదాత అన్నారు.

## మల్లాపూర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీలో వరద నీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం..

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,అక్టోబర్ 07(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో రూ.60 లక్షల నిధులతో చేపట్టిన వరద నీటి ప్రవాహం శాశ్వత పరిష్కారం దిశగా బాక్స్ డ్రైన్ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్,తో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మల్లాపూర్ డివిజన్ లోని అన్ని కాలనీలో వరదనీటి ప్రవాహాన్ని శాశ్వత పరిష్కారానికి అవసరమైన నిధులు తీసుకువస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయింపు చేస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎచ్ఎంసి సర్కిల్ డి.ఈ.రూపా,ఏ. ఈ.శ్రవంతి,స్థానిక కాలనీ వాసులు పరమేష్ రెడ్డి, మధు,రమేష్,ప్రతాప్ రెడ్డి,అశోక్ రెడ్డి,సోమయ్య, సారంగపాణి,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్,ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం..

**గల్లా వినయ్ కిశోర్**




**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్07 (సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా చిన్న శ్రీశైలం యాదవ్ కుమారు డైన నవీన్ యాదవ్,కు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ స్తానం కేటాయించడం వల్ల బీసీ సామాజిక వర్గంతో పాటు ముస్లిం సామాజిక వర్గంలో మంచి పేరుంది. కాబట్టి పార్టీకి కలిసొస్తుంద ని ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ గల్లా వినయ్ కిశోర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిన్న శ్రీశైలం యాదవ్,ను మర్యాదపూర్వ కంగా కలసిన ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ గల్లా వినయ్ కిశోర్,బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు భాగ్యలక్ష్మి,రెడ్ క్రాస్ సొసైటీ పి.ఆర్.ఓ రియాజుద్దీన్,ల బృందం కలిసి తమ సంపూర్ణ మద్దతు నవీన్ యాదవ్ కు ఉంటుందని,ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గల్లా వినయ్ కిశోర్ మాట్లాడుతూ...మొదటి నుంచీ ఊహించినట్టుగా సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు పుష్కలంగా ఉన్న చిన్న శ్రీశైలం యాదవ్ కుమారు డైన నవీన్ యాదవ్ ను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సుమారు 70 వేల మంది మైనార్టీ ఓటర్లున్నారని,ఆ తర్వాత యాదవ సామాజికవర్గ ఓటర్లే ఎకువ సంఖ్యలో ఉన్నారని కీలకమైన యాదవ సామాజిక వర్గం నుంచి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ఎన్నిక అయితే ఆ ప్రభావం రాష్ట్ర వ్యాప్తంగా ఉంటుందని

## తెలంగాణలో దూదేకులకు ప్రత్యేక కార్పొరేషన్ త్వరలో ఏర్పాటుకై హామీ..



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్ 07(సూర్యరేఖ)** హైద్రాబాద్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇ.శ్రీధర్ ని రాష్ట్ర దూదేకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ అజీమ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రాజమ్మద్,వైస్ ప్రెసిడెంట్ రజాక్,గౌరవ అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్ హుస్సేన్,లీగల్ అడ్వైజర్ మహమ్మద్ ఆలీ తదితర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో దూదేకుల వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుపై విస్తృతంగా చర్చ జరిగిందని,ఈ సందర్భంగా ఇ.శ్రీధర్ త్వరలో దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని సంఘానికి హామీ ఇచ్చారని ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రాజమ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ...స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా దూదేకుల వర్గానికి అన్యాయం కొనసాగుతోందని,గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే పరిమితమయ్యాయన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తూ సంక్షేమ దృష్టితో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.దూదేకుల సమాజ అభివృద్ధి విద్యా అవకాశాల పెంపు,ఉపాధి సదుపాయాల విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సంఘం ప్రశంసించింది.

## లోకల్ బాడీ ఎన్నికలపై చర్చ..




**బెల్లంపల్లి,అక్టోబర్ 07(సూర్యరేఖ)** హైదరాబాద్ బంజారాహిల్స్‌లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నివాసంలో అక్టోబర్ 7న అల్పాహార విందు సందర్భంగా చర్చలు జరిగాయి.త్వరలో జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతు ఇవ్వాలని,గెలుపు గుర్రాలను గుర్తించి వారిని గెలిపించుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి తెలిపారు. అభ్యర్థుల ఎంపికను లోకల్ ముఖ్య నాయకులతో చర్చించి తుదినిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యేకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఓబీసీ కో-చైర్మన్ బండి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మఖ్తల్ పట్టణంలో భారీగా చోరీకి పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులు..

**ఐదు తులాల బంగారం,లక్ష రూపాయల నగదు, ఎత్తు కెళ్లిన దుండగులు.**





**నారాయణపేట,అక్టోబర్ 07(సూర్యరేఖ)** మఖ్తల్ పట్టణంలోని న్యూమారుతినగర్ కాలనీలో ఇంటికి వేసినతాళం విరగొట్టి,బీరువాలో ఉంచిన ఐదున్నర తులాల బంగారు,లక్ష రూపాయల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దూసుకెళ్లారు. ఆదివారం మధ్య రాత్రి చోరి చేసిన సంఘటన మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.బాధితుడు వాకిటి సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం ఉదయం అత్తగారింటికి వెళ్లగా మరుసటి రోజు సోమవారం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ప్రధాన ద్వారం తలుపులకు వేసిన తాళం విరగగోట్టి ఉండగా ఇంట్లో కేళ్ళి బీరువా తలుపు తెరిచి బట్టల చిందర వందరగా పడెసి,పర్సులో ఉన్న నాలుగు తులాల లాంగ్ చైను,తులం నర నేక్లేస్,లక్ష నగదును ఎత్తుకెళ్లారని.ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తనిఖీ చేసివెళ్లడం జరిగిందని బాధితుడు వాకిటి సంతోష్ తెలిపారు.

# సింగరేణి ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు





**మందమర్రి,అక్టోబర్07(సూర్యరేఖ)** మూల రామాయణ రచయిత,మహా గాయత్రి వరప్రసాదితుడు,వ్యాకరణ ఛందస్సు కారుడు,సర్వ ప్రజానికానికి మార్గదర్శకుడైన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఏరియాలోని జీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రామాయణం మహాకావ్యాన్ని రచించిన ఋషిని గౌరవించటానికి ప్రతి సంవత్సరం అశ్వయుజ మాసంలోని పౌర్ణమి నాడు వాల్మీకి మహర్షి జయంతిని జరుపుకుంటామని అన్నారు. వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో ఆదికవి (మొదటి కవి) రామాయణ రచయితగా గౌరవిస్తూ ఆయనను స్మరించుకోవడం జరుగుతుందని వాల్మీకి చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఎండి ఆసిఫ్,సీనియర్ పిఓ సత్యనారాయణ,జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యో పాపం వరి పంట ఏం పాపం చేసింది..?



**కొల్చారం,అక్టోబర్ 07(సూర్యరేఖ)** పంట చేను ఏ పాపం చేసింది..నోటికాడి కొచ్చిన బువ్వను ఎపుగా పెరిగిన పిట్టను గద్ద తన్నుకేల్లినట్టు వరి పంటపై గడ్డి మందు కొట్టి పంటను నాశనం చేశారు మోసగాండ్లు.. వివరాలిలా ఉన్నాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం,చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన విట్టడి నరేందర్ రెడ్డి చిన్నా ఘనపూర్ గ్రామ శివారులో చింతల గడ్డ వద్ద పొలం సర్వేనెంబర్ 443/ఈ 21 గల పొలంలో పాలివాండ్లు పొలానికి గడ్డి మందు కొట్టి పది రోజుల్లో చేతికి వచ్చే వరిచేనును పాడు చేశారు. ఏదైనా గొడవలుంటే మాట్లాడు కోవాలి గాని చేతికి వచ్చిన వరి చేను నాశనం చేయడం పట్ల దారిన వెళ్తున్న వారు సైతం ఇటువంటి దుండగులపై చర్యలు తీసుకుని మరొక్కరు ఇటువంటి పని చేయకుండా గుణపాఠం చెప్పాలంటున్నారు.ఈ సందర్భంగా రైతు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఎకరా పొలం సాగు చేయడానికి సుమారు రూ.60 వేలు ఖర్చు చేశామని,జెసిబి ద్వారా రాళ్లను తీయించి,నాటు వేస్తే నాటు వేసిన పొలానికి గడ్డి మందు కొట్టడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు, గ్రామ పెద్దలు స్పందించి మాకు న్యాయం జరిగేలా చూడాలని విట్టడి నరేందర్ రెడ్డి విలేకరులతో వాపోయారు.పంట పొలం ఏం పాపం చేసిందని ఆయన బాధను చెప్పుకున్నారు.

## అత్యున్నత వేదికలో పాల్గొననున్న ఎంపీ వంశీకృష్ణ..

**ఐరాస సర్వసభ్య సమావేశాలకు ఎంపికైన వంశీ**



**మందమర్రి,అక్టోబర్ 07(సూర్యరేఖ)** ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఏకైక ఎంపీగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించే యునైటెడ్ నేషన్స్ సమావేశాలలో పాల్గొనేందుకు సోమవారం బయలుదేరి వెళ్లారు.ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనే సమావేశంలో భారతదేశం తరపున పాల్గొంటూ,దేశ అభివృద్ధి సమానత్వం సామాజిక న్యాయం వంటి ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటివరకు భారతదేశం తరపున కొద్ది మంది ఎంపీలకు మాత్రమే ఈ సమావేశాలకు హాజరు కాగా, అత్యున్నత వేదికపై తెలంగాణ రాష్ట్రం నుండి అందులో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు అవకాశం దక్కడంతో నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అలాగే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్ సి)పార్టీ తరపున ఈ అవకాశం లభించిన ఇద్దరిలో గడ్డం వంశీకృష్ణ,కుమారి షెల్జా మాత్రమే ఉండటం విశేషం.ఐక్యరాజ్యసమితి సమావేశాల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులతో ఆయన పరస్పర చర్చలు జరపనున్నారు.ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు,సామాజిక సమానత్వం విద్యా ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై భారత దృక్కోణాన్ని ఐరాస సర్వసభ్య సమావేశాలలో వంశీ ప్రస్తావించనున్నారు.

## ఆదర్శ ప్రాయుడు వాల్మీకి మహర్షి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



**నారాయణపేట,అక్టోబర్07(సూర్యరేఖ)**వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆదర్శ ప్రాయుడు అని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.వాల్మీకి మహర్షి జీవితం బోధనలను గౌరవించ డానికి వాల్మీకి జయంతిని నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రామాయణం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో అధికారికంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ పూల మాలవేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... రత్నాకరుడి నుంచి మహర్షి వాల్మీకిగా ఆయన పరివర్తన,వ్యక్తి గత వృద్ధి, విముక్తిని సూచిస్తుందని ఆయన రామాయణాన్ని సృష్టించిన గొప్ప ఋషి అని కొనియాడారు.వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి అన్నారు. రామాయణాన్ని రాసిన ఆయనను సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారన్నారు.కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అని వాల్మీకి జీవిత చరిత్ర చెబుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గాంగ్వర్ శ్రీను ఎస్.డీ.సీ రాజేందర్ గౌడ్,డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్ కలెక్టరేట్ ఏవో జయసుధ బీసీ సంక్షేమశాఖ అధికారి ఖలీల్,డీపీఆర్ వో ఎం.ఏ. రషీద్,సీపీవో యోగానంద్ వసతి గృహ వార్డెన్లు, కలెక్టరేట్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వానికి నిదర్శనంగా యూత్ సభ్యులు

**నిరుపేద వృద్ధుని అంత్యక్రియలకు ఆర్థిక సాయం..**



**రామాయంపేట,అక్టోబర్ 07(సూర్యరేఖ)** మానవత్వం మసకబారుతున్న ఈ రోజుల్లో యూత్ అసోసియేషన్ సభ్యులు చూపిన సేవా హృదయం అందరికీ ఆదర్శంగా నిలిచింది.హవేలీ ఘనపూర్ మండలంలోని కొచ్చెర్వు తండాకు చెందిన ముడావత్ పుల్యానాయక్ (75)అనారోగ్యంతో సోమవారంకన్నుమూశారు.ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మృతుని కుటుంబం అంత్యక్రియల ఏర్పాట్లకు స్తోమత లేక కంగారు పడుతుండగా ఔరంగాబాద్ తండాకు చెందిన గంగానాయక్ యూత్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చారు. వారు మానవత్వాన్ని చాటుకుంటూ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆ సాయంతో మృతుని దహన సంస్కారాలు పూర్తి చేయగలిగారు.సంఘం అధ్యక్షుడు సభ్యులు స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అవసరమైన సహాయాన్ని అందించారు. గ్రామస్థులు యూత్ సభ్యుల సేవా భావాన్ని అభినందించారు. "సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన యువతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి"అని గ్రామ పెద్దలు ప్రశంసించారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దాడి బాధకరం






**బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పచ్చ అనిత**

**రాజేంద్రనగర్,అక్టోబర్07(సూర్యరేఖ)** సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై దాడి అంటే దేశ గౌరవంపై దాడి అని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పచ్చ అనిత అన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడిని పార్టీ తరపున తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా పచ్చ అనిత మాట్లాడుతూ...సుప్రీమ్ కోర్ట్ మన రాజ్యాంగానికి రక్షకుడని,అది మన ప్రజాస్వామ్యానికి ప్రాణంగా అభివర్ణించారు. న్యాయం కోరిన ప్రతి పౌరుడి చివరి ఆశ్రయం అక్కడే మన హక్కులు స్వేచ్ఛలు,న్యాయమన్న విశ్వాసం నిలుస్తాయన్నారు. అలాంటి మహత్తరమైన సంస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై కేవలం వ్యక్తిగత దాడి కాదని ఇది భారత రాజ్యాంగం మీద దాడి ప్రజాస్వామ్యం మీద దాడి,న్యాయం మీద దాడి అని వ్యాఖ్యానించారు. భారతదేశానికే ఘోర అవమానం న్యాయస్థానం స్వతంత్రంగా ఉంటేనే ప్రజాస్వామ్యం నిలుస్తుందన్నారు. న్యాయమూర్తి గౌరవం కూలిపోతే,దేశ ప్రతిష్ఠ కూలిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి కమిటీ మాజీ అధ్యక్షులు పంబాల రాజు,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ అంబేద్కర్ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పచ్చ నర్సింగ్,ఇటాల వెంకటేష్ రావు ప్రీతం రాజ్,కార్తీక్ నాని,చాంది ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో పథకం ప్రకారమే యాదగిరి హత్య

**ముగ్గురు అన్నదమ్ములు కలిసి బండ రాయితో మోది దారుణం..**
**నిందితులు రిమాండ్ కు తరలింపు..**
**తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్**



**రామాయంపేట,అక్టోబర్07(సూర్యరేఖ)** చిన్నశంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో పాత కక్షల కారణంగా చోటుచేసుకున్న ఉప్పరి యాదగిరి హత్య కేసు పథకం ప్రకారమే జరిగినట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు.మంగళవారం రామాయంపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన ఈ వివరాలను వెల్లడించారు.డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం...శాలిపేట గ్రామానికి చెందిన ఉప్పరి శ్యాములు,ఉప్పరి రాములు,ఉప్పరి ఎల్లం ముగ్గురు అన్నదమ్ములు కలిసి అదే గ్రామానికి చెందిన ఉప్పరి యాదగిరిని బండరాయితో మోది దారుణంగా హత్య చేశారు.మృతుడు యాదగిరి గతంలో గ్రామంలో దొంగతనాలు చేస్తూ ఉండేవాడు. అతనిపై పలు కేసులు కూడా నమోదయ్యాయని డీఎస్పీ తెలిపారు.గతంలో యాదగిరి,నిందితుడు శ్యాములు తమ్ముడు సిద్దరామును కట్టెతో కొట్టి చంపే ప్రయత్నం చేశాడని అలాగే నిందితుడు రాములు తమ్ముడు లక్ష్మణ్‌ను గొర్రెల దొంగతన కేసులో ఇరికించాడని,ఎల్లం భార్యను ఇబ్బంది పెట్టేవాడని విచారణలో తేలిందన్నారు.ఈ నేపథ్యంలో యాదగిరి వారిని తరచుగా బెదిరించడంతో ముగ్గురు నిందితులు ప్రతీకారం తీర్చుకునేందుకు పథకం రూపొందించినట్లు తెలిపారు.అక్టోబర్ 6న ఉదయం 10.30 గంటల సమయంలో ముగ్గురు నిందితులు కలసి యాదగిరి ఇంటికి వెళ్లి,అక్కడే బండరాయితో దాడి చేసి అతన్ని చంపినట్లు డీఎస్పీ వివరించారు. అదే రోజు రాత్రి 7 గంటల సమయంలో గవ్వలపల్లి ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో ముగ్గురూ నేరాన్ని ఒప్పుకున్నారని చెప్పారు.ఈ కేసులో నిందితులు శ్యాములు రాములు ఎల్లంలను అరెస్టు చేసి న్యాయస్థానానికి హాజరు పరిచినట్లు రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్ తెలిపారు.

# రాజేంద్రనగర్ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

**నియోజకవర్గం అభ్యున్నతికి నిరంతరం కృషి..**
**సర్కిల్‌లో అభివృద్ధి పనులకు రూ.10 కోట్లను ఎమ్మెల్యే చొరవతో ఆమోదించిన చార్మినార్ జోన్ కమిషనర్**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్07(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడంలో వెనుకడుగు వేసేది లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా తాను పని చేయడం జరుగుతుందని వివరించారు.రాజేంద్రనగర్ సర్కిల్-11 పరిధి లోని డివిజన్లలో అత్యవసరంగా నిర్మించాల్సిన సీసీ రోడ్ల పనుల మంజూరుకై ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కు చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి లేఖ రాశారు.ఈ మేరకు మైలార్‌దేవపల్లి రాజేంద్రనగర్ డివిజన్లతో సహా పలు ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనుల కోసం జీహెచ్ఎంసీ అడ్మినిస్ట్రేటివ్ రూ.10 కోట్లను మంజూరు చేసినట్లు ప్రకటించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. "నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో రోడ్ల దుస్థితి ఒకటని అన్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సీసీ రోడ్లు అత్యవసరమని ప్రజల తరపున తాను చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని రూ.10 కోట్ల విలువైన పనులకు త్వరితగతిన ఆమోదం తెలిపిన చార్మినార్ జోనల్ కమిషనర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ నిధులతో రోడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు.ఈ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా చొరవ చూపడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలన్నారు.వాటి పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని వివరించారు.నియోజకవర్గ అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తూ,అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని సమస్యలు లేని నియోజక వర్గాన్ని తీసుకువచ్చామన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## నల్లంపల్లి గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి సంబరాలు..




**అందోల్,అక్టోబర్07(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజు సంఘం గ్రామ అధ్యక్షులు బి.మాణిక్ ముదిరాజ్ మాట్లాడుతూ...వాల్మీకి జయంతి పురాతన రామాయణ మహాకావ్యానికి రచయిత అయినా వాల్మీకికి స్మరించుకుంటారు.అయన సంస్కృతంలో రామాయణాన్ని రచించి మానవ ధర్మాల గురించి తెలియజేసిన గొప్ప మహానుభావుడని,ఆయన బాటల్లో ప్రతి ఒక్క ముదిరాజ్,లు నడువాలని ఆయన స్ఫూర్తి దేశానికి ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో నల్లంపల్లి గ్రామ ముదిరాజు పెద్దలు, యువకులు బర్దిపురం మాణిక్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిస్కారమే నా ధ్యేయం..

**ధర్పల్లి నర్సింహులు**




**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 07(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ యందలి ప్రజాసమస్యల పరిస్కారమే నాద్యేయం అని కేశవస్వామినగర్ వెల్ ఫేర్ సొసైటీ అధ్యక్షులు ధర్పల్లి నర్సింహులు పేర్కొన్నారు. కేశవస్వామినగర్ లో పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కవర్లు కృంగి పోయి ప్రజలు నడవాడని భయపడే రీతిలో మారిపోయాయని,జియాగూడ డివిజన్ జలమండలి అధికారికి పిర్యాదు చేయగా స్పందించి కొత్త కవర్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.కృంగి పోయిన కవర్లు తొలగిచి వాటి స్థానంలో కొత్త కవర్లను వేయంచి,వాటిని పటిష్టంగా ఉంచడానికి కవర్ల చుట్టూ కాంక్రీట్ బెంచింగ్ చేయించడం జరిగిందని,ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరించేందుకు పనిచేస్తానని ధర్పల్లి నర్సింహులు తెలిపారు.

## వరిలో దోమపోటు నివారణకు చర్యలు..

**వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు..**





**కొల్చారం,అక్టోబర్ 07 (సూర్యరేఖ)** పంటల పరిశీలనలో భాగంగా కేవీకే తునికి శాస్త్రవేత్తలు రవికుమార్,ప్రతాప్ రెడ్డి, మండల వ్యవసాయ అధి కారి వ్యవసాయ విస్తరణ అధికారి వరిగుంతం సంగాయిపేట్ గ్రామాలలో మంగళవారం వరి పొలా లను పరిశీలించి దోమ పోటు గుర్తిచడం జరిగిం ది. దోమ పోటు సోకినా వరి పొలాలు దూరం నుండి చుస్తే ఎర్రగా సుడు లు సుడులుగా ఎండిపో టునట్టు ఉంటుంది.ఈ లక్షణాలను గుర్తించిన రైతులు వెంటనే త్రిఫ్లూమెజాపీరియం 94 ఏంఎల్ ఎకరాకు బీపిఎచ్ (వరిలో సుడి దోమ నివారణ)అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి,ఏఈఓ రోజా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నిత్యం ప్రజా దర్బార్



పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,అక్టోబర్ 07(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని నలుమూలల నుండి వస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నిత్యం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.మంగళవారం నియోజకవర్గంలోని ఉప్పల్ చిల్కానగర్, రామంతపూర్ హబ్సిగూడ నాచారం కాప్రా మల్లాపూర్ కుషాయిగూడ చర్లపల్లి తదితర ప్రాంతాల్లోని ప్రజలు తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలు అందజేశారు. ప్రజా సమస్యలను సానుకూలంగా విని అవసరమైతే సంబంధిత అధికారులతో అప్పటికప్పుడే మాట్లాడి నిధులు కేటాయించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన



తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన



తెలిపారు.ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి పరిష్కారం కానీ సమస్యల కోసం తన వద్దకు ప్రజలు వస్తున్నారని,వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.పలు ప్రాంతాల్లోని కాలనీ సంక్షేమ సంఘ నాయకులు ఆయనతో ప్రత్యేకంగా సమావేశమై కాయ కాలనీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన రుచికి తీసుకువెళ్లగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారి హామీ ఇచ్చారు.

# మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**మందమర్రి,అక్టోబర్ 07(సూర్యరేఖ)** రామాయణం మహాకావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజాలింగు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మూల రామాయణ రచయిత మహా గాయత్రి వరప్రసాదితుడు వ్యాకరణ ఛందస్సు కారుడు,సర్వ ప్రజానికానికి మార్గదర్శకుడైన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం అశ్వయుజ మాసంలోని పౌర్ణమి నాడు జరుపుకుంటామని అన్నారు.రామాయణ మహా కావ్యాన్ని ప్రపంచానికి అందించిన ఆదికవి మహర్షి వాల్మీకి మానవ సంబంధాలను వాటి విలువలను ప్రజలకు వివరించారని కొనియాడారు.



బందిపోటుగా జీవనం ప్రారంభించిన వాల్మీకి ఋషిగా మారి మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించారని,అందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రామాయణంలో పొందు పరిచిన మానవ సంబంధాల విలువలను అనుసరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి రెవిన్యూ అధికారి పి.కృష్ణ ప్రసాద్ మేనేజర్ టి.రాజేశ్వరి సీనియర్ అసిస్టెంట్ ఏ.రాణి,ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ.వసంత్, సీనియర్ అసిస్టెంట్ ఈ.రాజేశ్వరి జూనియర్ అసిస్టెంట్లు బి.విమలరాణి పి.పున్నంచందర్ డేటా ప్రాసెసింగ్ అధికారి బి.శ్యాంబాబు,సిస్టం మేనేజర్ ఏ. శిరీష్,ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ. రఘురాం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ప్రజలకు ముందుండి పనిచేసే ప్రజా నాయకుడు

బండి ప్రభాకర్ యాదవ్



**బెల్లంపల్లి,అక్టోబర్ 07(సూర్యరేఖ)**బెల్లంపల్లిలో కురిసిన వర్షం కారణంగా 13వ వార్డు బుగ్గ కమాన్ ముందు రోడ్డుపై మట్టి,కంకర చేరి గుంతలు ఏర్పడింది. 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ స్వయంగా ఆగుంతలను పూరించి,కమాన్ చుట్టుపక్కల పెరిగిన చెట్లను తొలగించారు. గిర్ని గల్లీ ప్రాంతంలో మున్సిపల్ లేబర్స్ తో సహకారం చెల్లించి వృద్ధిచెట్లు తొలగించబడింది. కాల్ టెక్స్ ఏరియాలో చారి ఇంటి పక్కన ఉన్న కాల్వను కూడా పరిశుభ్రం చేశారు.ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడల్లా ఆయన ఎల్లప్పుడూ ముందుకు రావడం,ప్రతి సందర్భంలో భరోసా ఇవ్వడం సంతృప్తి కలిగిస్తోందని ప్రజలు తెలిపారు. ప్రతి వార్డులో ఇలాంటి నాయకుడు ఉండాలని, మాకు ఇలాంటి నాయకుడు దొరకడం మా అదృష్టం. అని అక్కడి ప్రజలు తెలిపారు.

## ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి



**మంచిర్యాల,అక్టోబర్06(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల,ఆయకట్ట అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ తో ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల సమస్యలపై గడియారం శ్రీహరి ఉద్యోగులు ఆయనతో చర్చించారు. మంగళవారం మంచిర్యాల జిల్లాకు విచ్చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ కు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు.ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు.ప్రిన్సిపల్ సెక్రెటరీకి జిల్లా టీఎన్జీవో తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ సత్యరాజ్ చంద్ర,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విష్ణు,రాము డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుమార్ డిసిజి వెంకటరమణ టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు శివప్రసాద్,టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,జిల్లా కార్యవర్గ సభ్యులు రోశయ్య,తదితరులు పాల్గొన్నారు

### బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు..



**నారాయణపేట,అక్టోబర్ 07(సూర్యరేఖ)** మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండల కేంద్రానికి చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తన నివాసంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాగనూర్ గ్రామానికి చెందిన గారెల అశోక్ గౌడ్‌రాధిక దంపతులు,ఐడిసి మారెప్పగౌడ్, బింగి తాయప్ప,మంగలి గోపాల్,నవీన్ గౌడ్,కెసిఆర్ పై అభిమానంతో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు తెలిపారు.ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీల అమల్లో పూర్తిగా విఫలమైందన్నారు.ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డిజిల్ సాయిబన్నా పూలరాములు పల్లె మారెప్ప సగరం లక్ష్మణ్ వాకిటి రాజు అడివప్ప గజపతి ఏగునూర్ వెంకటేష్ నారాయణ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### నాయకుని ముసుగులో చీకటి దందాలు..

**ముస్తాబాద్,అక్టోబర్07(సూర్యరేఖ)** మండలములోని ఓగ్రామానికి చెందిన నాయకుడు పార్టీలు మారుతూ,అధికారంలో ఏ పార్టీ వుంటే ఆ పార్టీలోకి చేరడం,ఆ పార్టీని అడ్డం పెట్టుకుని, పంచాయతీలు చేయడం,భూముల వ్యవహారంలో జోక్యం చేసుకోవడం,కేవలము మద్యానికి బానిసై ఈ నాయకుడు,గ్యాంగులను వేసుకేసుకొని తిరగరడం,బెదిరించడం లాంటివి చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి.ఈ నాయకుడి వికృత చేష్టలు మండలంమంలో హద్దు అదుపు లేకుండా పోతున్నాయని,ఈ నాయకునిపై ఆ పార్టీ వారే చర్యలు తీసుకోవాలని,ఇతరత్రా పార్టీల నాయకులు అంటూన్నారు.

### అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ కు జిఎం సత్కారం..



**మందమర్రి,అక్టోబర్07(సూర్యరేఖ)** ఇటీవల వెలువడిన గ్రూప్ వన్ ఫలితాల్లో మంచిర్యాల ట్రెజరీ కార్యాలయంలో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా నియమితులైన తుంగపిండి శివ శంకర వరప్రసాద్ ను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.మంగళవారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం. మాట్లాడుతూ...శివ శంకర వరప్రసాద్ మున్ముందు మరెన్నో ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు. మందమర్రి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు తుంగ పిండి శివశంకర వరప్రసాద్ స్వయాన అన్న కొడుకు కావడం గమనార్హం.

### వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నేటి నుంచి ఆర్టీసీ బస్సులు ప్రారంభం..



**రాజేంద్రనగర్,అక్టోబర్07(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి కోఠి రూట్ బస్సును నూతనంగా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.బస్సు95 పి ప్రేమావతిపేట భవానీకాలనీ అరాంఘర్ జూపార్క్‌బస్సును బుధవారం ప్రారంభించడం జరుగుతుందని ఏజీ యూనివర్సిటీ నుంచి కోఠి సికింద్రాబాద్ మెహిదీపట్నం,ఎల్బీనగర్ రూట్‌లలో బస్సులు నడుపాలని యూనివర్సిటీ అధికారులు ఆర్టీసీ అధికారులకు విన్నవించారు.దీన్ని పరిశీలించిన అధికారులు రాజేంద్రనగర్ డిపో నుంచి 95పి వ్యవసాయ విశ్వవిద్యాలయం,కోఠి బస్సును ప్రతి రోజు 8 ట్రిప్పులు నడపడానికి నిర్ణయించిన్నట్లు తెలిపారు.ఈ బస్సుకు ప్రయాణికుల నుంచి తగిన ప్రతిస్పందన ఉంటే మరిన్ని బస్సులు భవిష్యత్తులో పెంచడానికి వీలవుతుందన్నారు.బుధవారం ఉదయం 11.30 గంటలకు యూనివర్సిటీలోని ఎస్‌బీఐ ముందు గల బస్ టెర్మినల్ వద్ద ఈ బస్సును యూనివర్సిటీ అధికారులు,ఆర్టీసీ అధికారులు కలిసి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుధా పరిమళ,ఇతర అధికారులు,యూనివర్సిటీ ఉన్నతాధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

# అకాల వర్షాలతో అన్నదాతలు అపారనష్టం







**కొల్చారం,అక్టోబర్07 (సూర్యరేఖ)** పంట నష్టం అంచనాల్లో మెదక్ జిల్లాలోని కొల్చారం మండల మంజీరా నది పరివాహక గ్రామాల రైతులు ఏం పాపం చేసుకున్నారు. ఈ వానకాలం సీజన్ నుంచి మంజీరా నది ఉగ్రరూపంతో ప్రవహించి ఎనగండ్ల,ఏటిగడ్డ మాందాపూర్ కోనాపూర్,పైతర, తుక్కాపూర్ రంగంపేట సంగాయి పేట చిన్నగంపూర్ గ్రామాల శివారులోని వందలాది ఎకరాల వరి పంట నష్టానికి గురైంది.భారీ వర్షాలకు వరదలు రావడంతో పంట పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. ఎక్కడికక్కడ పంట కాలువలు తెగి పోయాయి. ఇసుక మేటలు వేయడంతో వందలాది ఎకరాల వరిచేలు వరదల పాలయింది.ఇటీవల మెదక్ జిల్లాలోని మెదక్,హవేలీగన్ పూర్ మండలాల్లో కేంద్ర బృందాలు పర్యటించి పంట నష్టం వివరాలు సేకరించారు.కానీ కొల్చారం మండలంలో మాత్రం రైతుల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.జిల్లా అధికారులు కూడా పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి భారీ వర్షాలు,వరదలతో కొల్చారం మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతున్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు





**వాల్మీకి జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పెన్నులు బహూకరణ..**

నారాయణపేట,అక్టోబర్07(సూర్యరేఖ) మక్తల్ నియోజకవర్గంలోని,నర్వ మండలం,ఉందేకోడు గ్రామంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.జయంతిని పురస్కరించుకొని కొందరు ప్రముఖులు ఈ సందర్భంగ వాల్మీకి జయంతిని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ..వాల్మీకి చరిత్రను వివరిస్తూ వాల్మీకి రాసిన రామాయణ చరిత్ర గురించి చెప్పడం జరిగింది.ఉందేకోడు గ్రామం వాల్మీకి సంఘం అధ్యక్షుడు రామలింగప్ప మాజీ ఎంపిటి సిరాజు ఉమాపతి రాంపురం నరసింహ కొండప్ప రఘునాథ్ దూది శేఖర్ మొట్టరాజు ఎం.నరేందర్ గ్రామ వాల్మీకి సభ్యులు కమిటీ గ్రామ పెద్దలు వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొనడం జరిగింది. వాల్మీకి సోదరులు వివిధ కుల సంఘాల సోదరులను ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం స్కూల్లో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.

# కార్మికుల సభ్యత్వంతోనే వేజ్ బోర్డులో అవకాశం

**సిఐటియు నాయకులు**



**మందమర్రి,అక్టోబర్07(సూర్యరేఖ)** కార్మికుల సభ్యత్వం ఆధారంగానే భవిష్యత్తులో జరగనున్న 12వ వేజ్ బోర్డ్ కు అవకాశం లభిస్తుందని సిఐటియు నాయకులు అన్నారు.మంగళవారం మందమర్రి ఏరియాలో సిఐటియు చేస్తున్న కార్మిక సమస్యలపై సిఐటియు కల్పిస్తున్న అవగాహన పోరాటాన్ని గమనించిన పలువురు బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి నాయకత్వంలో పిట్ సెక్రటరీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న రాహుల్ కాసర్ల రంజిత్ మల్లేష్ సాయి శివకుమార్ కర్నే నవీన్ ఎండి ఫక్రుద్దీన్ దేవేందర్ రెడ్డిలు పలువురు సిబ్బంది సిఐటియు యూనియన్ లో చేరారు.వీరికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కండువాలు కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ...క్యాడర్ స్కీములపై నివేదిక మూడు నెలల్లో ఇవ్వాలని,అంగీకారం కుదిరిందని ప్రచారం చేసుకుని ఇప్పటివరకు మార్చలేదని దీనివల్ల కార్మికులు నష్టపోతున్నారని,వార్డ్ అసిస్టెంట్లకు కోల్ ఇండియా మాదిరి క్యాడర్ స్కీమును అమలు చేయాలని,ఏరియా ఆసుపత్రులలో వార్డు బాయ్ లకు నర్సులకు జనరల్ అసిస్టెంట్కు డ్రెస్సింగ్, రిఫ్రెష్మెంట్ కొరకు ప్రత్యేక గదులు కేటాయించాలని డిమాండ్ చేశారు.వేజ్ బోర్డ్ లో అన్ని సంఘాలు ఐక్యంగా కలిసి యాజమాన్యంపై ఒత్తిడి తేవడం వల్ల పిఎల్ ఆర్ బోనస్ను భారీగా పెంచుకోవడం జరిగిందన్నారు. అందుకనే అన్ని యూనియన్లకు కార్మికులు సభ్యత్వం చెల్లించి కార్మిక సంఘాలను బలోపేతం చేసుకోవడం వలన ఐక్య మరింతగా పెరిగి యాజమాన్యంపై కార్మిక సమస్యలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉన్నదన్నారు.ఇప్పుడు ఇచ్చిన సభ్యత్వం ఆధారంగానే భవిష్యత్తులో జరగనున్న 12వ వేజ్ బోర్డ్ కు పరిశీలించే అవకాశం ఉన్నదని కొన్ని సంఘాల వలె దొంగ సభ్యత్వం చూపే అలవాటు సిఐటియుకు లేదని కార్మికులు స్వచ్ఛందంగా సభ్యత్వం ఇచ్చి ఆదరించాలన్నారు. కానీ సింగరేణిలో ఓట్లు ఉండడం రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం గెలిచిన సంఘాలను పట్టించుకోకపోవడం వలన కార్మిక సంఘాల మధ్య ఓట్లతో వచ్చిన చీలికలతో కార్మిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు.అందుకే సిఐటియుగా ఏరియాలో ఒక ఓటు కార్పొరేట్ స్థాయిలో మరో ఓటు రెండు ఓట్లు ఉండటం వలన రెండు సంఘాలు ఎన్నికైతే ఏరియా సమస్యలపై ఒక సంఘం కార్పొరేట్ సమస్యలపై మరో సంఘం యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు ధనిశెట్టి సురేష్,ఆగిడి రాజకుమార్, లింగాల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న కోర్టులో ఊరట

**హైదరాబాద్ :** ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన పార్టీ గుర్తింపు, గుర్తుకు సంబంధించిన అభ్యర్థనను పరిశీలించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న మల్లన్నకు ఊరట లభించినట్లయింది. ఇటీవల తాను స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీకి గుర్తింపునిచ్చి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు గుర్తును కేటాయించాలని కోరుతూ తీన్మార్ మల్లన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. పిటిషనర్ వినతిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకోవాలని ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది.తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారం దక్కాలనే లక్ష్యంతో తీన్మార్ మల్లన్న సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ'ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎరుపు, ఆకుపచ్చ రంగుల జెండా మధ్యలో పిడికిలి, కార్మిక చక్రం, వరి కంకులతో పార్టీ పతాకాన్ని రూపొందించారు. 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాలను జెండాపై ముద్రించారు. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలతో పార్టీ గుర్తింపు, గుర్తు కేటాయింపునకు గల అవకాశాలను ఎన్నికల సంఘం పరిశీలించనుంది.

## అనుమానంతో భార్య హత్య

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో భార్య సునీతను భర్త గోపి కత్తితో నరికి చంపాడు. వీరికి 17 సంవత్సరాల క్రితం పెళ్లి అయ్యింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, 9వ తరగతి చదువుతున్న ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. మద్యానికి బానిసైన భర్త, సునీతపై అనుమానంతో తరచూ గొడవ పడేవాడు. సోమవారం ఉదయం భార్యను బైక్‌పై ఎక్కించుకుని పత్తి చేనుకు వెళ్ళాడు. పొలంలో కంప నరకాలని తన వెంట కత్తి కూడా తీసుకు వెళ్ళాడు.ఇద్దరూ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవారు. అయితే గోపికి తన భార్యపై అక్రమ సంబంధం ఉందనే అనుమానం కలిగి తరచూ గొడవపడేవాడు. తనతో తీసుకెళ్లిన కోటకత్తితో సునీతను నరికి హత్య చేశాడు. భార్యను కత్తితో నరికి అక్కడే పత్తి చేనులో పడేశాడు. సాయంత్రం అయినా తల్లిదండ్రులు ఇంటికి రాకపోవడంతో కుమార్తెలు బంధువులతో కలిసి చుట్టుపక్కల ఆరా తీశారు. వర్షం వచ్చిన నేపథ్యంలో పిడుగు పడి ఏమైనా జరిగిందేమో అని ఆందోళన వ్యక్తం చేశారు. తర్వాత కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా రక్తపు మడుగులో సునీత మృతదేహాన్ని చూసి బోరున విలపించారు.విషయం తెలిసిన వెంటనే జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, ఎస్ఐ రవి సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. నిందితుడు గోపి పరారీలో ఉన్నాడు. అనుమానం పెను భూతం అయ్యి.. మాటల్లో దింపి పొలానికి తీసుకువెళ్ళి అతి కిరాతకంగా నరికి హత్య చేసాడు. అదే పత్తి చేనులో పడేసి పరారయ్యాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా.. నేడు ఉదయం భర్త గోపి కూడా పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సునీత మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. కుమార్తె లు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీ జయంతి వేడుకలు




**జగిత్యాల :** జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అదికారులు, సిబ్బంది మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనకు నీతి, ధర్మం, కర్తవ్యబోధలను తెలియజేసే అమృత గ్రంథమని వారి బోధనలు సమాజంలో సత్యం,న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయని మహర్షి వాల్మీకి బోధనలను ఆచరణలో పెట్టి సత్యం, నీతి మార్గంలో నడవలని ఆయన ఆశయాలను కొనసాగించడమే మననీ ఆయనకు ఇచ్చే ఘన నివాళులని ఈ సందర్భంగా స్మరించుకోన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డీఎస్పీ వెంకటంమణ,సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ,ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ,అరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్ ,శ్రీధర్,ఆర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు,ఆర్ ఎస్సైలు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత మంత్రి "అడ్లూరి"పై మంత్రి "పొన్నం"వ్యాఖ్యలు తగవు

**బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్**

**జగిత్యాల :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, దళిత నాయకుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు తగవని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు.మంగళవారం సుభాష్,ఇతర నాయకులు సంయుక్త ప్రకటనలో కోరారు.హైదరాబాద్ లోని ఒక కార్యక్రమానికి మంత్రులు ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి లు ముందుగా చేరుకుని సహచర మంత్రి, ధర్మపురి నియోజకవర్గం ప్రజా నాయకులు లక్ష్మణ్ కుమార్ ఇంకా రాలేదని ఆయన పట్ల మంత్రి ప్రభాకర్ ఏవైతే వ్యాఖ్యలు చేశారో వాటిని వెనక్కి తీసుకోవాలని కోరారు.అలాగే పక్కనే ఉన్న మంత్రి వివేక్ మంత్రి ప్రభాకర్ మాటలను అడ్డుకోకపోవడం బాధాకరమన్నారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ అందరిని కలుపుకుపోతు ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధితో పాటు సంక్షేమానికి పాటుపడుతూనే, ముఖ్యమంత్రి తనకు కేటాయించిన శాఖల పట్ల అధికారులతో సమీక్షిస్తూ నిరంతరం పనిచేస్తున్నారని సుభాష్ పేర్కొన్నారు.మంత్రివర్గ సభ్యులందరు కలిసికట్టుగా ఉండి ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతూ, ప్రతిపక్షాలకు దీటుగా సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ తదితరులున్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజా గౌడ్**

**జగిత్యాల :** జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంటు యాక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని వీటిని ఏదైనా యాజమాన్యం అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజా గౌడ్ హెచ్చరించారు.మంగళవారం అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ కమిటీ జిల్లా స్థాయి సమావేశం అడిషనల్ కలెక్టర్ బి. రాజా గౌడ్, వైద్య సిబ్బంది తోకలసి నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంటు యాక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని వీటిని ఏదైనా యాజమాన్యం అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని, ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై తగిన శ్రద్ధ వహించాలని, వెంకటరమణ బయో మెడికల్ వేస్ట్ ఇన్సినరేషన్తో టైయాప్ కావాలని తెలిపారు.

# బిజినెస్

# భగ్గుమన్న పసిడి
# ఒకే రోజు రూ.9,700 ప్రియం

భారతీయులకు బంగారం అంటే కేవలం అలంకరణగానే కాదు.. పెట్టుబడికి కూడా మంచి సాధనంగా ఉంది. ఇంకా ఇది మన సంస్కృతిలో అంతర్భాగంగా ఉంది. ఇటీవల అంతర్జాతీయంగా అనిశ్చితి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా దిగుమతి సుంకాల్ని పెంచుతుండటం సహా కేంద్ర బ్యాంకులు బంగారం నిల్వల్ని పెంచుకుంటుండటం.. యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుండటం ఇలా చాలా కారణాలతో బంగారం ధరలు అలా పెరుగుతూ పోతూనే ఉన్నాయి. మొదట 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1 లక్ష దాటితేనే షాకయ్యారు. తర్వాత అది రూ. 1.30 లక్షల దిశగా పరుగులు పెడుతుండగా.. 22 క్యారెట్ల గోల్డ్ జువెల్లరీ రేటు రూ. 1.10 లక్షలు దాటేసింది. దీంతో సామాన్యులు అసలు కొనలేకపోతున్నారు. ఈ క్రమంలోనే వారికి ప్రత్యామ్నాయంగా 14 క్యారెట్లు, 18 క్యారెట్ల బంగారం ఉంది. వీటి ధరలు కాస్త తక్కువగా ఉండటంతో ఇటువైపు మొగ్గుచూపుతున్నారు. ఇక్కడ స్వచ్ఛతలో కొంచెం బంగారం తక్కువగా ఉన్నప్పటికీ.. ధర చాలా తక్కువ. మన్నిక ఎక్కువ కారణంగా కొనుగోళ్లు జరుపుతున్నారు. ఇండియన్ బులియన్ జువెల్లర్స్ అసోసియేషన్ ప్రకారం.. వీటి రేట్లు అక్టోబర్ 6న ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. 24 క్యారెట్స్ గోల్డ్ రేటు గ్రాముకు రూ. 1,19,06 గా ఉంది. అంటే తులం రూ. 1.19




లక్షలకుపైనే ఉంది. 22 క్యారెట్ల ధర గ్రాము రూ. 11,620 గా ఉంది. 18 క్యారెట్ల గోల్డ్ జువెల్లరీ రేటు చూస్తే గ్రాముకు రూ. 9644 గానే ఉంది. 10 గ్రాములకు రూ. 96,440 పడుతుంది. ఇంకా 14 క్యారెట్ల బంగారు ఆభరణాల ధర ఇంకా తక్కువగా రూ. 7679 గా ఉంది. తులం రూ. 76,790 పడుతుంది. స్వచ్ఛత విషయానికి వస్తే.. 24 క్యారెట్ అంటే ప్యూర్ గోల్డ్. ఇందులో 99.9 శాతం బంగారం ఉంటుంది. 22ఖ అంటే ఇక్కడ 91.7 శాతం బంగారం ఉంటుంది. మిగతాది లోహాల్ని కలుపుతారు. 18ఖ అంటే 75 శాతం బంగారం ఉంటుంది. 14ఖ విషయానికి వస్తే ఇక్కడ 58.33 శాతం బంగారం ఉంటుంది. ఈ తక్కువ క్యారెట్ల బంగారు ఆభరణాల్లో ఇతర మిశ్రమాలు ఎక్కువగా ఉండటం వల్ల ఇది.. 22ఖ క్యారెట్ గోల్డ్ కంటే గట్టిగా, మన్నికగా ఉంటుంది. రోజూ ధరించేటువంటి గొలుసులు, ఉంగరాలు వంటి జువెల్లరీకి ఇది బెస్ట్ అని చెబుతుంటారు. ధర కాస్త తక్కువగా ఉండటంతో.. పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. అయితే ఈ తక్కువ క్యారెట్ల బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు కూడా తప్పనిసరిగా బీఐఎస్ హాల్‌మార్కింగ్ చెక్ చేసుకోవాలి. ఇక్కడ ఆభరణంపై బీఐఎస్ లోగో, క్యారెట్స్, ప్యూరిటీ ముద్రించి ఉంటుంది. ఆరంకెల హెచ్‌యూఐడీ నంబర్ ఉంటుంది. ఇంకా బీఐఎస్ కేర్ యాప్‌లో దీనిని ఈజీగా చెక్ చేసుకోవచ్చు. అక్కడ పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

## కొత్త బొలెరో విడుదల చేసిన మహీంద్రా.. ప్రారంభ ధర రూ. 8 లక్షలు




ప్రముఖ వాహన తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం) సోమవారం తన కొత్త బొలెరో మోడల్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. సరికొత్తగా తీసుకొచ్చిన బొలేరో మోడల్‌ను రీఫ్రెష్డ్ స్టైలింగ్, అధునాతన ఫీచర్లతో లభిస్తుందని కంపెనీ తెలిపింది. అప్‌గ్రేడ్ చేసిన ఈ వాహనంలో టాప్-ఎండ్ వేరియంట్ బొలెరో బీ8, బొలెరో నియో ఎన్11 మరింత ప్రీమియం, ఇప్పుడున్న ఎస్‌యూవీల స్థాయిలో ఫీచర్లను అందిస్తాయని కంపెనీ వెల్లడించింది. ఈ వాహన ధర రూ. 7.99 లక్షల నుంచి మొదలై రూ. 9.69 లక్షల వరకు(ఎక్స్‌షోరూమ్) ఉంటుందని, బొలెరో నియో ధర రూ. 8.49 లక్షల నుంచి రూ. 9.99 లక్షల మధ్య(ఎక్స్‌షోరూమ్) లభిస్తుందని కంపెనీ పేర్కొంది. అప్‌గ్రేడ్ చేసిన బొలెరో వాహనంలో రిఫ్రెష్ చేసిన గ్రిల్, ఫ్రంట్ ఫాగ్ ల్యాంప్స్, డైమండ్-కట్ ఆర్15 అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. అంతేకాకుండా కస్టమర్లకు కొత్త స్టెల్త్ బ్లాక్ కలర్ ఆప్షన్ కూడా ఉందని, 17.8 సెం.మీ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, స్టీరింగ్-మౌంటెడ్ ఆడియో ఫీచర్లు కలిగి ఉంది. 25 ఏళ్లకు పైగా దేశీయ వాహన మార్కెట్లో బొలేరో మోడల్ కస్టమర్లకు ఎస్‌యూవీ విభాగంలో అత్యంత ఇష్టమైన వాహనంగా ఉందని కంపెనీ ఆటోమోటివ్ డివిజన్ సీఈఓ నళినీకాంత్ పేర్కొన్నారు.

## సొంత ఫెర్రైట్ మోటారు అభివృద్ధి చేసిన తొలి భారతీయ కంపెనీగా ఓలా రికార్డు




ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ అరుదైన ఘనతను దక్కించుకుంది. స్వంతంగా అభివృద్ధి చేసిన రేర్-ఎర్త్-ఫ్రీ ఫెర్రైట్ మోటారును రూపొందించిన తొలి భారతీయ కంపెనీగా నిలిచింది. ఈ మేరకు తమిళనాడు ప్రభుత్వం నుంచి సర్టిఫికేట్‌ను అందుకుంది. ఈ రకమైన మోటార్ కోసం రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ అవసరం ఉండదు. ఇటువంటి కొత్త మోటార్ల కారణంగా అరుదైన భూఅయస్కాంతాల దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదని ఓలా సోమవారం ప్రకటనలో వెల్లడించింది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిన ఏఐఎస్ 041 నియమాల ప్రకారం.. ఓలా రూపొందించిన కొత్త మోటార్ అన్ని రకాల పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసింది. ఇది భూఅయస్కాంతాలతో తయారైన మోటార్లకు సమానంగా మెరుగైన పనితీరును కలిగి ఉంది. పనితీరుతో పాటు నాణ్యత, సామర్థ్యం వంటి అంశాల్లోనూ సమానంగా నిలిచింది. దీనివల్ల రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు, ఖర్చు కూడా తగ్గుతుందని ఓలా ఎలక్ట్రిక్ అధికారిక ప్రకటనలో తెలిపింది. గత కొంతకాలగా అత్యంత అరుదైన భూఅయస్కాంతాలపై ఆధిపత్యం కలిగిన చైనా వాటి సరఫరాను నిలిపేసింది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా వీటి కొరత ఆందోళనగా మారింది. ముఖ్యంగా ఈవీ, కంప్యూటర్లు, విమానాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల్లో వీటి వినియోగం అధికం కావడంతో విలువైన లోహాల కొరత ప్రపంచానికే సవాలుగా నిలిచింది. ఈ క్రమంలో ఓలా ఎలక్ట్రిక్ ఫెర్రైట్ మోటారును తయారు చేయడం ఆసక్తికరం.

## ఆరు నెలల్లో పెట్రోల్ వాహనాల ధరలకు సమానంగా ఈవీ ధరలు

దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ) ధరలు మరో 4-6 నెలల్లో పెట్రోల్ వాహనాల ధరలతో సమాన స్థాయికి చేరుకుంటాయని కేంద్ర రోడ్డు, రవాణా రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు.సోమవారం జరిగిన ఫిక్కీ ఉన్నత విద్యా సదస్సు-2025 కార్యక్రమంలో ప్రసంగించిన గడ్కరీ.. భారత సాంప్రదాయ ఇంధనాలపై ఆధారపడటం ఆర్థిక భారం అవుతుంది. ఇంధన దిగుమతుల కోసం మనదేశం ఏటా రూ. 22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. పైగా ఈ ఇంధన వాడకం పర్యావరణానికి ముప్పు కలిగిస్తుందని మంత్రి తెలిపారు. ఈ పరిణామాలే దేశ పురోగతికి క్లీన్ ఎనర్జీ కీలకంగా మారేందుకు దోహదపడుతున్నాయి. వచ్చే ఐదేళ్లలో దేశ ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలోనే నంబర్ 1గా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. మరో 4-6 నెలల్లో ఈవీల ధరలు పెట్రోల్ వాహనాల ధరలకు సమానంగా ఉంటాయి. తాను రవాణా మంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు, దేశ ఆటోమొబైల్ పరిశ్రమ పరిమాణం రూ. 14 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పుడు అది రూ. 22 లక్షల కోట్లకు పెరిగింది. ప్రస్తుతం అమెరికా ఆటోమొబైల్ పరిశ్రమ విలువ రూ. 78 లక్షల కోట్లు, చైనా రూ. 47 లక్షల కోట్లు, భారత్ రూ. 22 లక్షల కోట్లతో కొనసాగుతున్నాయి. మొక్కజొన్న నుంచి ఇథనాల్ ఉత్పత్తి చేయడం ద్వారా రైతులు అదనంగా రూ. 45,000



కోట్లు సంపాదించారని గడ్కరీ ప్రస్తావించారు. 2027 నాటికి దేశంలోని మొత్తం ఘన వ్యర్థాలను రోడ్డు నిర్మాణంలో ఉపయోగించాలని, తద్వారా వ్యర్థాల నుంచి విలువను సృష్టించే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినట్టు మంత్రి వివరించారు. ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్య తను ప్రస్తావిస్తూ.. భవిష్యత్తులో అభివృద్ధి సాధించేందుకు సరైన జ్ఞానంతో స్పష్టమైన, తెలివైన ప్రణాళిక ఇప్పుడు మనకు అవసరం, ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో యువత, ప్రతిభావంతులైన, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి ఉందని మంత్రి అన్నారు. ఇదే భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం, ఈ బలాన్ని ఉపయోగించడం ద్వారా వారికి సరైన విద్య, నైపుణ్యాలను అందించడంలో మనం విజయవంతమైతే, ప్రపంచంలో ముందుకు సాగవచ్చని ఆయన పేర్కొన్నారు.

# భారత్-పాక్ మ్యాచ్‌లు వద్దు..
# అందుకు వారు ఒప్పుకొంటారా?: బీసీసీఐ

ఆసియాప్-2025లో భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య ఊహించని పరిణామాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీ అంతటా భారత జట్టు ఆటగాళ్లు పాక్ ప్లేయర్లతో అంటిముట్టనట్టే ఉన్నారు. కనీసం కరచాలనం చేసేందుకు కూడా ఇష్టపడలేదు. అంతేకాకుండా ఫైనల్ మ్యాచ్ అనంతరం ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదగా ట్రోఫీని తీసుకోవడానికి కూడా భారత్ నిరాకరించింది. నఖ్వీ పీసీబీ చీఫ్‌తో పాటు పాక్ మంత్రిగా ఉండడమే అందుకు కారణం. అయితే ఈ ఆసియాకప్‌లో జరిగిన సంఘటనలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొంతమంది భారత్‌కు సపోర్ట్ చేస్తే మరి కొతమంది పాక్‌కు మద్దతుగా నిలిచారు. ఇదే విషయంపై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ అథర్టన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇరు దేశాల మధ్య సమస్యలు పరిష్కారం అయ్యే వరకు భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లను నిర్వహించవద్దని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి అథర్టన్ సూచించాడు. అతడి వ్యాఖ్యలపై బీసీసీఐ అధికారి ఒకరు స్పందించారు. "భారత్-పాకిస్తాన్ మధ్య సమస్యలు అంత సులువుగా పరిష్క రం కావు. బయట నుంచి వ్యక్తులు ఏదైనా మాట్లాడుతారు. ఏదైనా చెప్పినంత ఈజీ కాదు. అందుకు స్పాన్సర్లు, బ్రాడ్‌కాస్టర్లు అంగీకరిస్తారా? ప్రస్తుత పరిస్థితుల్లో టీమిండియానే కాదు ఏ ప్రధాన జట్టు అయినా టోర్నమెంట్ నుండి వైదొలిగితే తర్వాత స్పాన్సర్లను ఆకర్షించడం చాలా కష్టమని" సదరు అధికారి పేర్కొన్నారు. కాగా ఈ ఏడాది ఆసియాకప్‌లో మూడు సార్లు పాక్-భారత్ జట్లు తలపడ్డాయి. మూడు మ్యాచ్‌లలోనూ పాక్‌ను టీమిండియా చిత్తు చేసింది. అయితే విన్నింగ్ ట్రోఫీ ఇప్పటివరకు ఇంకా భారత్ వద్ద చేరలేదు.




## ఇండియాతో సిరీస్.. ఆసీస్ వన్డే, టీ20 కెప్టెన్‌గా మిచెల్ మార్ష్



**సిడ్నీ:** ఇండియాతో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా తమ జట్లను ప్రకటించింది. గాయం నుంచి కోలుకుంటున్న ప్యాట్ కమ్మిన్స్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయలేదు. ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌కు మిచెల్ మార్ష్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి ఇండియా, ఆస్ట్రేలియా మధ్య తొలి వన్డే జరగనున్నది. వన్డే జట్టులో ఆస్ట్రేలియా కొన్ని మార్పులు చేసింది. వన్డే స్క్వాడ్ నుంచి లబుషేన్‌ను తప్పించింది. అతని స్థానంలో మాథ్యూ రెన్‌షాను తీసుకున్నది. రెన్‌షా ఇప్పటి వరకు ఆస్ట్రేలియా తరపున 14 టెస్టులు ఆడాడు. అయితే 2022 పాకిస్థాన్ టూరులో అతను వన్డే జట్టులో ఉన్నా.. ఇంకా అరంగేట్రం చేయలేదు. కమ్మిన్స్ లేకపోవడంతో.. మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ ప్రధాన బౌలర్ల పాత్రను పోషించనున్నారు. వీరితో పాటు పేస్ బౌలింగ్ బృందంలో గ్జావియర్ బార్ట్‌లెట్, బెన్ ద్వార్షియస్ ఉన్నారు. బ్యాటర్ రెన్‌షా గత సీజన్‌లో క్వీన్స్‌ల్యాండ్ తరపున భారీగా పరుగులు సాధించాడు. అతను 50 సగటుతో 350 రన్స్ చేశాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో 80, 106, 62 రన్స్ స్కోర్ చేశాడు. పెర్త్‌లో జరగనున్న ఫస్ట్ వన్డే మ్యాచ్‌కు అలెక్స్ క్యారీ దూరం కానున్నాడు. అక్టోబర్ 15వ తేదీన ఓవల్‌లో జరగనున్న షీఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. మణికట్టుకు సర్జరీ కావడం వల్ల గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను టీ20 సిరీస్‌ను తప్పించారు. తొలి రెండు టీ20 లకు మాత్రమే ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. ఇండియాతో మొత్తం మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి.

వన్డే జట్టు: మిచెల్ మార్ష్, గ్జావియర్ బార్ట్‌లెట్, అలెక్స్ క్యారీ, కూపర్ కన్నోలీ, బెన్ ద్వార్షియస్, నాథన్ ఎల్లిస్, కెమరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్,జోష్ ఇంగ్లిష్, మిచెల్ ఓవన్, మాథ్యూ రెన్‌షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

టీ20 జట్టు: మిచెల్ మార్ష్, సీన్ అబాట్, గ్జావియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షియస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహనెమన్, మిచెల్ ఓవన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

# స్పోర్ట్స్

## రోహిత్‌ను తప్పించడం సరైన నిర్ణయం.. కోహ్లి జట్టులో కొనసాగాలంటే: డివిలియర్స్



టీమిండియా వన్డే కెప్టెన్‌ను మారుస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి తీసుకున్న నిర్ణయం సరైందా? కాదా? అన్న చర్చ నడుస్తూనే ఉంది. రోహిత్ శర్మను తప్పించి శుబ్‌మన్ గిల్‌కు పగ్గాలు ఇవ్వడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో భారత దిగ్గజం సునిల్ గావస్కర్ తో పాటు మదన్ లాల్ వంటి వారు సెలక్టర్ల నిర్ణయాన్ని సమర్థిస్తుండగా. హర్భజన్ సింగ్, రాబిన్ ఊతప్ప, మహ్మద్ కైఫ్ వంటి మాజీ క్రికెటర్లు దీనిని తొందరపాటు చర్యగా అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా లెజండరీ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ కూడా భారత వన్డే జట్టు కెప్టెన్ మార్పు అంశంపై తాజాగా స్పందించాడు. రోహిత్ శర్మను తప్పించి గిల్‌ను కెప్టెన్‌ను చేయడం సరైన నిర్ణయమని పేర్కొన్నాడు. ఇందుకు గల కారణాలు వివరిస్తూ..

### రోహిత్‌పై వేటు సరైన నిర్ణయం

"రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వన్డే వరల్డ్‌కప్?-2027 వరకు ఆడతారో లేదో నమ్మకం లేదు. ఆ ఆలోచనతోనే శుబ్‌మన్ గిల్‌ను వన్డే కెప్టెన్‌గా చేసి ఉంటారు. అతడికి గొప్ప అవకాశం లభించింది. యువకుడు.. బ్యాటర్‌గానూ మంచి ఫామ్‌లో ఉన్నాడు. అద్భుతమైన నాయకుడిగా ఎదగగలడు. రోహిత్, కోహ్లి జట్టులో ఉండగానే గిల్‌ను కెప్టెన్ చేయడం సరైన నిర్ణయం. ఈ ఇద్దరు గొప్ప, అనుభవజ్ఞులైన కెప్టెన్ల నుంచి గిల్ ఎంతో నేర్చుకునే అవకాశం లభిస్తుంది.


### రోహిత్, కోహ్లి జట్టులో కొనసాగాలంటే..

వారి అనుభవం తనకు ఉపయోగపడుతుంది. కెప్టెన్‌గా ఎదిగే క్రమంలో అతడికి ఇది ఎంతో ముఖ్యం. వాళ్లిద్దరు జట్టులో ఉండటం గిల్‌కు సానుకూలంగా ఉంటుంది. ఏదేమైనా ఒకవేళ రోహిత్, కోహ్లి 2027 వరల్డ్‌కప్ వరకు కొనసాగాలనుకుంటే.. తప్పకుండా పరుగులు రాబట్టాల్సి ఉంటుంది. సెలక్టర్లకు బ్యాట్ ద్వారానే సందేశం ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే ప్రస్తుతం టీమిండియాలో చోటు కోసం తీవ్రమైన పోటీ ఉంది. ఈ పోటీని దాటి ముందుకు వెళ్లాలంటే కచ్చితంగా పరుగులు చేయాల్సిందే. రోహిత్, కోహ్లి వరల్డ్‌కప్ వరకు జట్టులో ఉంటే.. టీమిండియాకు అంతకంటే గొప్ప ఆస్తి మరొకటి ఉండదు" అని డివిలియర్స్ పేర్కొన్నాడు.

### ఆసీస్‌తో సిరీస్‌తో రీఎంట్రీ

కాగా ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్, కోహ్లి.. వన్డేల్లో మాత్రం కొనసాగుతున్నారు. చివరగా ఇద్దరూ ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 సందర్భంగా టీమిండియా తరపున బరిలోకి దిగారు. ఇక ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా వన్డే సిరీస్‌తో రో- కో పునరాగమనం చేయనున్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే టీమిండియా టెస్టు కెప్టెన్‌గా గిల్ జట్టును ముందుకు నడిపిస్తుండగా.. టీ20 టీమ్‌కు సూర్యకుమార్ యాదవ్ సారథిగా ఉన్నాడు.

# ఆ రోజులు గుర్తుకొస్తున్నాయి



'నా కెరీర్ లో అక్టోబర్ నెలను మరచిపోలేను. ఎందుకంటే దాదాపు పద్దెనిమిది ఏళ్ల క్రితం నేను నటించిన తొలి చిత్రం "హ్యాపీడేస్" 2007లో ఇదే నెలలో విడుదలై, ఘన విజయం సాధించి, నా కెరీర్ నే మలుపు తిప్పింది. అందుకే నా జీవితంలో అక్టోబర్ మాసం గుర్తుండి పోయింది. ఇప్పుడు కానిస్టేబుల్ చిత్రం కూడా ఇదే నెలలో విడుదలవుతుండటంతో ఆ రోజులు గుర్తుకు వస్తున్నాయి' అని హీరో వరుణ్ సందేశ్ అన్నారు. వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "సమాజంలో జరుగుతున్న అంశాల ప్రేరణతో ఈ చిత్రాన్ని మలచడం జరిగింది. కమర్షియల్, ఎంటర్టైన్మెంట్, సందేశం వంటి అంశాలను మిళతం చేసి రూపొందించడం జరిగింది" అని అన్నారు. నిర్మాత బలగం జగదీశ్ మాట్లాడుతూ, "ఈ చిత్రానికి సెన్సార్ యు/ఎ సర్టిఫికెట్ లభించింది. ఈ నెల 10న చిత్రాన్ని భారీగా విడుదల చేయబోతున్నాం. ఒక అమ్మాయికి అవమానం జరిగితే దాని పరిణామాలు ఎలా ఉంటాయి అన్న అంశాన్ని చూపించాం. అమ్మాయిలతో పాటు తల్లి తండ్రులు కూడా ఈ సినిమాను చూడాలి" అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ, ట్రైలర్, పాటలకు వచ్చిన స్పందన సినిమా పట్ల మా నమ్మకాన్ని పెంచింది. నిర్మాత కథను నమ్మి స్వేచ్ఛ ఇవ్వడం వల్లనే ఈ సినిమా తెరపైకి వచ్చింది" అని అన్నారు.

# ఆ ఇద్దరు హీరోల కోసం ఏదైనా చేస్తా



యంగ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి 'కేజీఎఫ్' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'తెలుసు కదా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటిస్తుండగా.. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా కనిపించబోతున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం దీపావళి కానుకగా.. అక్టోబర్ 17న థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన శ్రీనిధి శెట్టి వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటుంది. తాజాగా, శ్రీనిధి ఆసక్తికర కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. ఇందులో భాగంగా యాంకర్.. మహేష్ బాబు, ఎన్టీఆర్‌తో అవకాశాలు వస్తే మీరు ఏ హీరోతో చేస్తారని ప్రశ్నించగా.. శ్రీనిధి స్పందిస్తూ.. "ఒకేసారి ఆ ఇద్దరితో నటించే అవకాశం వస్తే నేను కచ్చితంగా ఆ చిత్రాలను చేస్తాను. ఈ ప్రాజెక్ట్స్ కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా కష్టపడి పని చేస్తాను. మహేష్ బాబు, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశం రావడం కోసం ఎంతో మంది సెలబ్రిటీలు ఎదురుచూస్తుంటారు. అలాంటికి ఇద్దరి సినిమాల్లో నాకు ఒకే సారి చాన్స్ వస్తే ఎవరు వదులుకోరు. వారిద్దరూ పాన్ ఇండియా స్థాయిలో ఎంతో మంచి ఆదరణ సొంతం చేసుకున్నారు. కాబట్టి వారి కోసం నేను ఏమైనా చేస్తాను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం శ్రీనిధి కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

# విశ్వక్ సేన్, కేవీ అనుదీప్ కాంబోలో 'ఫంకీ'.. టీజర్ వచ్చేది అప్పుడే




టాలీవుడ్ యువ నటుడు విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్నతాజా చిత్రం 'ఫంకీ'. వరుస ఫ్లాప్‌లతో సతమవుతున్న విశ్వక్ ఎలాగైన హిట్టు కొట్టాలనే కసితో ఈ సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమాకు జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వం వహిస్తుండగా.. తమిళ నటి కాయడు లోహర్ కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా టీజర్‌ను అక్టోబర్ 10న విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుంది.



# దీపావళి బరి నుంచి తప్పుకున్న 'లిక్'

కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ 'డ్రాగన్' సినిమాతో హిట్ అందుకుని ఫుల్ జోష్‌లో ఉన్నాడు. ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ బిజీ అయిపోయాడు. త్వరలో ప్రదీప్ డ్యూడ్, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఈ రెండు సినిమాలు దీపావళి బరిలో ఉన్నాయి. రెండు ఒకేసారి రిలీజ్ కాబోతుండటంతో.. 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' మూవీని వాయిదా వేసినట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. రెండు ఒక రోజు గ్యాప్‌తో విడుదల చేయడం చిత్రబృందానికి ఇష్టం లేకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా, ఈ విషయంపై మూవీ మేకర్స్ స్పందిస్తూ ట్విట్టర్ ద్వారా అధికారిక ప్రకటనను విడుదల చేశారు. "ఈ రెండు సినిమాలు ఒకే ట్రాక్‌పై ఉన్న రెండు రైళ్లలాగే ఎదురెదురుగా ఢీకొనడం ఎవరికీ ఉపయోగపడదు. మా ప్రియమైన హీరో ప్రదీప్ రంగనాథన్ పట్ల నిజమైన ప్రేమతో ఈ రెండు చిత్రాల వెనుక ఉన్న కృషిని గౌరవిస్తూ.. మేము లిక్ విడుదల వాయిదా వేస్తున్నాం. ఈ సినిమా డిసెంబర్ 18న రిలీజ్ చేయాలని ఆలోచనాత్మకంగా నిర్ణయించుకున్నాము. మైత్రీ మూవీస్ సమన్వయం చేసుకోవడానికి మేము ఎంత ప్రయత్నించినా.. మాకు ఒక విషయంపై ఒక అభిప్రాయం రాలేకపోయాము. రెండు సినిమాలు ఒకదానికొకటి పోటీ పడకుండా.. దేనికదే ప్రకాశించేలా వాయిదా వేయడం తెలివైన పని అని మేము నమ్ముతున్నాము. ప్రదీప్ రంగనాథన్, డ్యూడ్ టీమ్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ సంతోషకరమైన దీపావళికి ఘన విజయం సాధించాలని కోరుతున్నాము" అని రాసుకొచ్చారు. కాగా, ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా నటిస్తున్నారు.ఈ రొమాంటిక్ కామెడీ మూవీని స్టార్ హీరోయిన్ నయనతార భర్త విఘ్నేష్ శివన్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఎస్ జె సూర్య, యోగిబాబె, గౌరీ జీ కిషన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను సెవెన్ స్క్రీన్ స్టూడియోస్, రౌడీ పిక్చర్స్ బ్యానర్‌పై నయనతార, లలిత్ కుమార్ నిర్మిస్తున్నారు.

# లాజిక్‌లెస్ కామెడీతో 'మిత్రమండలి' ట్రైలర్



ప్రియదర్శి, విష్ణు, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, నిహారిక ఎన్ఎమ్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మిత్రమండలి'. అక్టోబరు 16న థియేటర్లలోకి రానుంది. కొన్నాళ్ల క్రితం రిలీజైన టీజర్, పాటలు ఆకట్టుకోగా.. తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. నిర్మాత బన్నీ వాస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ట్రైలర్ చూస్తుంటే ఫన్నీగా ఉంది. 'జాతిరత్నాలు' తరహాలో నవ్వించడమే మూవీ టీమ్ లక్ష?్యంగా పెట్టుకున్నట్లు కనిపించారు. వెన్నెల కిశోర్, సత్య తదితరులు కూడా కామెడీతో నవ్వించేలా కనిపిస్తున్నారు. దీపావళి బరిలో 'మిత్రమండలి'తో పాటు కిరణ్ అబ్బవరం 'కె ర్యాంప్', సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,